www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

బుధవారం | 2-4-2025 | సంపుటి: 14 | సంచిక: 332 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

RNI No.APTEL 2010/33408
ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503

## కాంగ్రెస్ పాలనలో
# రైతుల కళ్లల్లో నీళ్లు

ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు

రజతోత్సవ సభపై వరంగల్ నేతలో కేసీఆర్ చర్చ

రాష్ట్రంలో కేసీఆర్ పాలన తిరిగి తెస్తాం

తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష

రామప్పకు యునెస్కో గుర్తింపు, ఓరుగల్లు అభివృద్ధి ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

రజతోత్సవ సభ నేపథ్యంలో పార్టీ అధినేతతో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల భేటీ

హైదరాబాద్, గజ్వేల్: బీఆర్ఎస్ రజతోత్సవ సభను కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు ప్రతినబూనారు. కేసీఆర్ పరిపాలనను తిరిగి రాష్ట్ర ప్రజలకు అందిస్తామని శపథం చేశారు. తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు, వరంగల్‌లో కాకతీయ టెక్స్‌టైల్ పార్క్, చెరువుల పునరుద్ధరణకు మిషన్ కాకతీయ పేరుపెట్టడం, రాజముద్రలో కాకతీయ కళాతోరణం ఏర్పాటు వంటివి కేసీఆర్ హయాంలోనే సాధ్యమైందని సంతోషం వ్యక్తంచేశారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ

మిగతా 2లో







## పేదల ఆత్మగౌరవం పెంచేలా
# సన్నబియ్యం పంపిణీ

మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్

ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

నల్లగొండ: పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు–, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ

మిగతా 2లో



## హెచ్‌సియూ భూ వివాదంపై
# ప్రభుత్వం దృష్టి

మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష

విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం

బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం

మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

హైదరాబాద్: హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే

మిగతా 2లో

# లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను

హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు

ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్: హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు

మిగతా 2లో



## మయన్మార్‌లో కొనసాగుతున్న
# సహాయక చర్యలు

2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు

న్యూఢిల్లీ: మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూపెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని

మిగతా 2లో

## హెచ్‌సీయూ భూముల్లో
# కాంగ్రెస్ విధ్వంసం

ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి

చదును పేరుతో కోర్టు ధిక్కారణ

భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట

కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని

మిగతా 2లో



# పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..

రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం

ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన

కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్: అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి..

మిగతా 2లో

# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా ముఖ్య నేతలు ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణ, ఏర్పాట్లపై కేసీఆర్‌తో చర్చించారు. పార్టీ అధినేత నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. రజతోత్సవ మహాసభ బాధ్యతలను తమ జిల్లాకు అప్పగించినందుకు కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తాటికొండ రాజయ్య, సత్యవతిరాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, దాస్యం వినయ్‌భాసర్, చల్లా ధర్మారెడ్డి, డీఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపునేని నరేందర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, గండ్ర జ్యోతి, నాగజ్యోతి తదితర జిల్లా ముఖ్యనేతలతోపాటు మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఏ జీవన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వంశీధర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నేతలు మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత ఆదేశాలతో ఉద్యమ సమయంలో కూడా అనేక భారీ సభలను సమర్థంగా నిర్వహించి విజయవంతం చేశామని చెప్పారు. వరంగల్‌లో సభ నిర్వహణ పార్టీకి కలిసొచ్చే అంశమని ఆనందం వ్యక్తంచేశారు. ఇప్పటికే వరంగల్ సమీపంలోని ఎలతుర్తి వద్ద 1,213 ఎకరాల స్థలాన్ని రజతోత్సవ మహాసభ నిర్వహణ కోసం తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందులో 154 ఎకరాలు మహాసభ ప్రాంగణం ఉంటుందని చెప్పారు. పార్కింగ్ కోసం 1,059 ఎకరాలు కేటాయించామని, ఇందులో దాదాపు 50,000 వాహనాలను పార్కింగ్ చేసుకునే వీలుంటుందని తెలిపారు. కనీవినీ ఎరుగని రీతిలో మహాసభను



నిర్వహిస్తామని, రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు, ప్రజలు భారీ ఎత్తున తరలివస్తారని చెప్పారు. సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లను సిద్ధంగా ఉంచనున్నట్టు వివరించారు. ట్రాఫిక్ తదితర ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకం కలగకుండా 1,500 మంది వలంటీర్లతోపాటు అత్యవసర వైద్యసేవలను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

### నాటి ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తాం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన శాంతియుత పోరాటంలో అనేక సభలను నిర్వహించుకున్న ఘనత వరంగల్ గడ్డకు ఉన్నదని ఆ జిల్లా నేతలు తెలిపారు. ఉద్యమ సమయంలో నిర్వహించిన విశ్వరూప మహాసభ విజయవంతమైన స్ఫూర్తితో రజతోత్సవ మహాసభను కూడా విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తంచేశారు. వరంగల్ గడ్డ ముద్దుబిడ్డలు మహాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ అందించిన ఉద్యమ స్ఫూర్తితో తిరిగి పార్టీ కోసం, ప్రజల కోసం తమ కార్యాచరణను అమలు చేస్తామని చెప్పారు. ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నిర్వహించనున్న నేపథ్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్యనేతలు పార్టీ అధినేత కేసీఆర్‌తో ఎర్రవెల్లి నివాసంలో సమావేశమయ్యారు. సభ నిర్వహణ, ఏర్పాట్లపై చర్చించారు. రజతోత్సవ మహాసభ బాధ్యతలను తమ జిల్లాకు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎలతుర్తి వద్ద 1,213 ఎకరాల స్థలాన్ని మహాసభ నిర్వహణ కోసం తీర్చిదిద్దుతున్నామని వారు వివరించారు. ఏర్పాట్లకు సంబంధించి అధినేత నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారితోపాటు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, రాష్ట్రస్థాయి ముఖ్యనేతలు పాల్గొన్నారు.

### కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు పూర్తి

సాగునీటి ప్రాజెక్టులైన కాళేశ్వరం, దేవాదులను పూర్తిచేయడం, సమ్మక్క బరాజ్ నిర్మాణం, హైదరాబాద్ తర్వాత వరంగల్‌ను తొలి ద్వితీయ శ్రేణి ఐటి నగరంగా తీర్చిదిద్దడం, కాళోజీ కళాకేంద్రం నిర్మాణం, వరంగల్‌కు పోలీస్ కమిషనరేట్ హోదా కల్పించడం కేసీఆర్ ప్రభుత్వ ఘనతలని వరంగల్ జిల్లా నేతలు వివరించారు. తిరిగి కేసీఆర్ పాలనను తెలంగాణ ప్రజలకు అందించడం ద్వారా వరంగల్ జిల్లా కేసీఆర్ రుణం తీర్చుకుంటుందని చెప్పారు. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకొని, గాడితప్పిన రైతన్నల సంక్షేమాన్ని, అభివృద్ధిని గాడిలో పెట్టడానికి వరంగల్ జిల్లా బిడ్డలుగా ముందు వరుసలో ఉంటామని ప్రతినబూనారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, అధినేతకు బహుమతిగా అందజేస్తామని చెప్పారు.

### తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష

తెలంగాణకైనా, వరంగల్ కైనా కేసీఆరే శ్రీరామరక్ష అనే విషయం మరోసారి నిరూపితమైందని వరంగల్ నేతలు పేర్కొన్నారు. పదేండ్ల పాలనలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తుచేశారు. రెండు వేల ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటుచేసి, తెలంగాణ నేతన్నలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ వస్త్ర పరిశ్రమకు ఊతమిచ్చే దిశగా చర్యలు చేపట్టారని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న సూపర్ స్పెషాలిటీ దవాఖానాలకు పోటీనిచ్చే రీతిలో వరంగల్‌లో 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే ప్రారంభం కావడం గొప్ప విషయమని చెప్పారు. వరంగల్‌ను స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయడంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేసినట్టు వివరించారు. హైదరాబాద్‌తో పోటీపడే విధంగా వరంగల్, హనుమకొండ జంట నగరాలను అభివృద్ధి చేస్తూనే, జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు అభివృద్ధిని విస్తరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

## వైద్యం వ్యాపారంగా మారింది

విజయవాడ: గతంలో పోలిస్తే.. ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.. విజయవాడలో జరిగిన ఏపీ మెడికల్ కౌన్సిల్ లో నామినేటెడ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో ఎన్నుకున్నాం.. వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను... మంచి అనుభవం కలిగిన డాక్టర్లను ప్రభుత్వం ఎన్నుకుందన్నారు.. తరతరాలుగా వైద్యుల్ని దేవుడు పోల్చేవారు.. ఇదివరకు పోలిస్తే ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందన్న ఆయన.. డాక్టర్లు రోగులను మానవత దృష్టితో చూడాలని సూచించారు.. వైద్యవృత్తి విలువలు పల్చబడ్డాయి.. అవసరం లేకుండానే ఎక్స్‌రేలు, సిటీ- స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ లు తీస్తున్నారు.. అలాగే నార్మల్ డెలివరీ చేయడం మానేశారు.. అవసరం లేకపోయినా ఆపరేషన్ చేస్తున్నారు.. ప్రభుత్వ డాక్టర్లు గానీ.. ప్రైవేట్ డాక్టర్లు గానీ నార్మల్ డెలివరీస్ చేస్తే బాగుంటుందన్నారు.. ప్రజలు కూడా రకరకాల టెస్టులు రాస్తేనే మాకు సరిగ్గా డాక్టర్లు చూశారని అపోహలో ఉన్నారని వ్యాఖ్యానించారు మంత్రి సత్యకుమార్.. అటు-వంటి వారికి అవగాహన కల్పించాలి.. వచ్చిన పేషెంట్ ను చిరునవ్వుతో డాక్టర్లు స్వాగతం పలకాలని సూచించారు.. డాక్టర్లు సర్టిఫికెట్లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి.. కొత్త కౌన్సిల్, ఏపీఎంసీ సర్టిఫికెట్స్ రెన్యువల్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.. ఫారెన్ రిటర్న్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

### పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
### తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
### వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో



ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

మొదటి పేజీ తరువాయి

ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . అనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు.



2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో అనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు-ంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు-న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## మొదటి పేజి తరువాయి

### పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్ల అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

### పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.

### లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తామిప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

### హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉందని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

### మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవారం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ-చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు.

# సంపాదకీయం

## జాతీయ విద్యలో త్రిభాషా సూత్రం తిరకాసు

త్రిభాషా సూత్రం ఇప్పుడు మళ్లీ ప్రధాన సమస్యగా ముందుకు వచ్చింది. తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పి.ఎమ్.శ్రీ ఒప్పందంపై సంతకం పెట్టకపోవడం, త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి...త్రిభాషా సూత్రం ఇప్పుడు మళ్లీ ప్రధాన సమస్యగా ముందుకు వచ్చింది. తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పి.ఎమ్.శ్రీ ఒప్పందంపై సంతకం పెట్టకపోవడం, త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి నిరాకరించడం, అసలు 'జాతీయ విద్యావిధానం%-%2020'ని తిరస్కరించడంతో కేంద్రం తమిళనాడుకు ఇవ్వవలసిన విద్యారంగ నిధులు రెండువేల కోట్ల రూపాయిలు నిలిపివేసింది. దీంతో ఇది పెద్ద చర్చగా మారింది. కేంద్రం ఒక విద్యా విధానాన్ని రూపొందించి, దానిని రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు జరపాలని నిర్బంధించడం, అమలు చేయకపోతే నిధులు ఆపివేస్తామనడం అన్యాయమైన విషయం. ఇంతకు ముందెన్నడూ ఇలా జరగలేదు. రాజ్యాంగకర్తలు విద్యను రాష్ట్ర జాబితాలో పెట్టారు. ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలోకి మార్చింది. తిరిగి విద్యను రాష్ట్ర జాబితాకు మార్చాలనే డిమాండు ముందుకు వస్తున్న తరుణంలో కేంద్ర విద్యావిధానాన్ని ప్రతి రాష్ట్రం విధిగా అమలు జరపాలని నిర్బంధం చేయడం ప్రస్తుత చర్చకు కారణం అయింది.కేంద్ర ప్రభుత్వం జూలై 29, 2020న 'జాతీయ విద్యా విధానం 2020' (ఎన్.ఇ.పి%-%2020) పేరున ఒక విధాన పత్రాన్ని ప్రకటించింది. దీనిని ఏ దశలో కూడా పార్లమెంటులో చర్చకు పెట్టలేదు. అటువంటప్పుడు వివిధ రాష్ట్రాల చట్టసభల్లో చర్చకు పెట్టడం అనే సమస్యే తలెత్తదు. దీనిని జాతీయ విద్యా విధానం అనడం కంటే కేంద్ర ప్రభుత్వ విద్యా విధానం అనడం సబబుగా ఉంటుంది. ఈ విద్యా విధానంలో చాలా సమస్యలున్నాయి. ఎ) ఇది విద్యా వ్యాపారాన్ని రద్దు చేయలేదు సరికదా, ప్రభుత్వ విద్యా సంస్థలకు నిధులు నిరాకరిస్తూ, ప్రతి విశ్వవిద్యాలయం తనకు అవసరమైన నిధులను తానే సమకూర్చుకోవాలని చెప్తుంది. ఇది ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫీజుల పెంపుదలకు, పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య నిరాకరణకు కారణమవుతున్నది. ఈ మధ్య విడుదల అయిన యు.జి.సి ముసాయిదా విధానంలో విశ్వవిద్యాలయాల్లో పదోన్నతులు కోరే అభ్యర్థులు విశ్వవిద్యాలయాలకు నిధులు సమకూర్చే ప్రాజెక్టులను చేపట్టాలని, పదోన్నతి కల్పించడంలో వివిధ రూపాల్లో వారు సమకూర్చగల నిధులు ఒక ప్రధాన అంశంగా ఉంటాయని ప్రతిపాదించిన విషయం విదితమే. బి) ఈ విధానం విద్యారంగ విషయాలపై అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం చేతుల్లో కేంద్రీకరిస్తుంది. పాఠశాల పాఠ్యపుస్తకాలను సొంతంగా రాసుకునే హక్కు కూడా రాష్ట్రాలకు లేదు. వాటిని కేంద్రమే రూపొందిస్తుంది, రాష్ట్రాలు ఉపయోగించుకోవాలి. ఈ కేంద్ర విద్యా విధానం ప్రకారం దేశవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో కోర్సులు, చివరికి పరిశోధనలు (నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా) కూడా కేంద్రమే నిర్ణయిస్తుంది. ముందుగా సూచించిన యు.జి.సి సర్క్యులర్ 'రాష్ట్రాలు స్థాపించి నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయాలకు ఉప కులపతుల నియామకంలో' రాష్ట్ర ప్రభుత్వాలకు పాత్రలేని విధానాన్ని ప్రతిపాదించింది. అయితే ఈ విషయం కొత్తది కాదు. ఇది ఎన్.ఇ.పి%-%2020లో ఉంది. సి) ఈ విద్యావిధానం సామాజిక న్యాయానికి పాతర వేసింది. 66 పేజీల విధాన పత్రంలో 'సామాజిక న్యాయం' అన్న పదబంధంగాని, రిజర్వేషన్లు అనే పదంగాని కనిపించదు. మరల యు.జి.సి సర్క్యులర్‌లోనే రిజర్వేషన్లు నీరుగార్చడానికి సాక్ష్యాలు కనిపిస్తాయి. యు.జి.సి సర్క్యులర్‌లో ఎస్సీ, ఎస్టీ, నాన్ క్రీమీలేయర్ బీసీ, ఇ.బి.సి, అంగవైకల్యం ఉన్న వారికి నిర్దిష్ట శాతాల్లో రిజర్వేషన్ ఇస్తున్నట్లు పేర్కొనలేదు.

5శాతం మార్కులు వెసులుబాటు మాత్రం ప్రతిపాదించారు. డి) ఈ విద్యా విధానం 'భారత జ్ఞాన వ్యవస్థ' పేరుతో కాషాయీకరణకు, చరిత్ర వక్రీకరణకు, కాలం చెల్లిన భావాల వ్యాప్తికి, చివరికి భూత వైద్యానికి ప్రాతిపదికలు ఏర్పాటు చేసింది. ఇ) ఎన్.ఇ.పి%-%2020 పాలక పార్టీ వ్యక్తులు వారికి ఎటువంటి విద్యా సంబంధమైన అర్హతలు లేకపోయినా ప్రొఫెసర్‌లు కావడానికి దారులు వేసింది. ఈ విషయానికి కూడా మనం జాతీయ విద్యావిధానం పత్రం చదవవలసిన అవసరం లేదు. యు.జి.సి సర్క్యులర్‌లోనే 'ఎటువంటి విద్యా సంబంధమైన అర్హతలు లేని వారికి' వారి 'ఇతర సమర్థతలను' దృష్టిలో ఉంచుకుని 'ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్'గా విశ్వవిద్యాలయాలు నియమించవచ్చని ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయాల్లో పాలక పార్టీ వ్యక్తుల (ప్రస్తుతం బి.జె.పిబీ ఆర్.ఎస్.ఎస్) చొరబాటుకు ఇది రాజమార్గం. మరి ఇది ఒక్క తమిళనాడు సమస్య ఎలా అవుతుంది. ఈ సమస్యలతో పాటు భాషా విధానం కూడా ప్రధానంగా ఉంది.భాషా విధానం దీర్ఘకాలంగా మన దేశంలో ఒక సమస్యగా ఉంది. 'వైవిధ్యంలో ఐక్యత' అనే భావం ఔన్నత్యం చూడలేకపోవడం, ఏకత్వం ద్వారానే ఐక్యత సాధ్యమవుతుందని అనుకోవడం వల్ల సమస్య వస్తున్నది. దేశ ప్రజలందరూ హిందీ నేర్చుకుంటే దేశ ప్రజల ఐక్యత, ప్రాదేశిక సమగ్రత సాధ్యం అవుతాయనే భావన ఆనాటి కాంగ్రెస్‌లో కూడా ఉన్నది. కమ్యూనిస్టులు ఈ భావనకు గురి కాలేదు కాని, కొన్ని రకాల సోషలిస్టులు కూడా ఈ భావజాలానికి నీరు పోశారు. అనేక చర్చల తరువాత 'భారత రాజ్యాంగ పరిషత్' హిందీని అఖిల భారత అధికార భాషగా గుర్తించి, 1965 వరకు ఆంగ్లం కూడా అధికార భాషగా కొనసాగించవచ్చని పేర్కొంది. సహజంగానే 1965లో ఈ సమస్య మళ్లీ ముందుకొచ్చింది. తమిళనాడులో హిందీ వ్యతిరేక ఉద్యమం తీవ్రంగా పెరిగింది. ఇతర దక్షిణాది రాష్ట్రాల ప్రజలు కూడా గొంతు కలిపారు. కేంద్రం వెనక్కి తగ్గింది. అధికార భాష అనే సమస్యతో పాటు మరి రెండు సమస్యలున్నాయి ఒకటి బోధనా మాధ్యమం, రెండవది భాషల బోధన. బోధనా మాధ్యమం విషయానికి వస్తే కొఠారీ కమీషన్, '1986 నాటి జాతీయ విద్యా విధానం' మాతృభాషా మాధ్యమాన్నే అత్యున్నత స్థాయి వరకు సిఫారసు చేశాయి. 2010 ఏప్రిల్ 1 నుంచి అమలులో ఉన్న 'బాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం%-%2009' ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటిలో 8వ తరగతి వరకు మాతృభాషా మాధ్యమాన్నే నిర్దేశిస్తున్నది. 'జాతీయ 2020' మాత్రం 5వ తరగతి వరకు మాత్రమే మాతృభాషా మాధ్యమాన్ని 'వీలయితే 8వ తరగతి వరకు' అనే మాట చేర్చింది. కొఠారీ కమిషన్, ఇంకా 1986లో వచ్చిన జాతీయ విద్యావిధానం కూడా త్రిభాషా విధానాన్నే సిఫారసు చేశాయి. కొన్ని ప్రధానమైన, ఆపైన ప్రమాదకరమైన వెసులుబాట్లతో మోదీ 2.0 కాలంలో వచ్చిన 'జాతీయ విద్యావిధానం 2020' కూడా త్రిభాషా విధానాన్ని ప్రతిపాదించింది.

**-ఎడిటర్**

## భారత్-చైనా సంబంధాలు ఏనుగు-డ్రాగన్ టాంగో రూపంలో ఉండాలి: చైనా అధ్యక్షుడు

చైనా-భారత్ మధ్య దౌత్య సంబంధాలు మొదలై 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇరు దేశాల అధ్యక్షులు మంగళవారం అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అభినందనలు తెలియజేశారు.చైనా, భారత్ దేశాలు మరింత స్నేహపూర్వకంగా కలిసి పని చేయాలని, మన బంధం ఏనుగు-డ్రాగన్ టాంగో రూపంలో ఉండాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా-భారత్ మధ్య దౌత్య సంబంధాలు మొదలై 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇరు దేశాల అధ్యక్షులు మంగళవారం అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు.ఈ నేపథ్యంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అభినందనలు తెలియజేశారు. ఇరు దేశాల సంబంధాలు శాంతియుతంగా, స్నేహపూర్వకంగా మారడానికి మార్గాలను కనుగొనాలని, ప్రధాన అంతర్జాతీయ వ్యవహారాల్లో కమ్యూనికేషన్, సమన్వయాన్ని మరింతగా పెంచుకోవాలని జిన్‌పింగ్ సూచించారు. సరిహద్దు ప్రాంతాలలో శాంతిని కాపాడడంలో భారత్‌తో కలిసి పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నానని జిన్‌పింగ్ అన్నారు.కాగా, బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు యూనస్ ఇటీవల నాలుగు రోజులు చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే.

# మయన్మార్‌పై మరో పిడుగు



భూకంపం వల్ల మయన్మార్ బాధితుల పరిస్థితి చాలా గోరైంది. ఇప్పుడు అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు, సహాయక చర్యలకు మిలటరీ అడ్డంకులు ఇబ్బందులు కలుగుతున్నాయి భూప్రకోపానికి గురైన మయన్మార్‌పై ఇప్పుడు మరో పిడుగు పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.. బంగాళా ఖాతంలో గల్ఫ్ ఆఫ్ మర్తబాన్‌కు సమీపంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఏప్రిల్ 1 నుంచి మయన్మార్ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు తెలిపింది. ఇప్పటికే భూకంపం ప్రభావం దేశవ్యాప్తంగా ఉండడం.. 60-70వ ఇళ్లు, ఆస్పత్రులు, ప్రార్థన మందిరాలు, మఠాలు దెబ్బతినగా.. పునరావాస కేంద్రాలు లేక.. పౌరులు ఆరుబయటే ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిస్తే.. భూకంప బాధితుల పరిస్థితి గోరుచుట్టుపై రోకటిపోటుగా మారే ప్రమాదముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సహాయక చర్యలకు కూడా భారీ వర్షాలు ఆటంకంగా మారే ప్రమాదముంది. భూకంప ప్రభావిత ప్రాంతాలైన ముయి, ఖోట్సాంగ్ మినహా.. సికాయ్, మాంటాలే, నాంగ్, పఖో, షామ్ ప్రావిన్సుల్లో సోమవారం సాయంత్రం నుంచే వర్షాల ప్రభావం మొదలైందని మయన్మార్ విపత్తు నిర్వహణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ 4-6 తేదీల్లోనూ మరో అల్పపీడన సూచన ఉందని, అప్పుడు గల్ఫ్ ఆఫ్ థాయ్‌లాండ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మర్తబాన్ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలుంటాయని మయన్మార్ వాతావరణ విభాగం అధికారి ఓవెన్ నై హెచ్చరించారు.భూకంప విధ్వంసం కవరేజీకి వచ్చే అంతర్జాతీయ మీడియాను నిషేధిస్తూ మయన్మార్ మిలటరీ సర్కారు(సైనిక మండలి) ప్రతినిధి జనరల్ ఝావో మ్యుంగ్ థాంగ్ ఉత్తర్వులు జారీ జారీచేశారు. పలు అంతర్జాతీయ మీడియా సంస్థల నుంచి మిలటరీ ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చాయని, అయితే.. విదేశీ మీడియా ప్రతినిధులకు ప్రస్తుతం సౌకర్యవంతమైన వసతులు లేవని, దాంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. కాగా.. రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించిన మిలటరీ సర్కారు.. రెబల్స్ ప్రాంతాల్లో వైమానిక దాడులను యథావిధిగా కొనసాగిస్తోంది. హెలికాప్టర్లు, డ్రోన్లతో జరిపిన దాడుల్లో పదుల సంఖ్యలో రెబల్స్ చనిపోయారని థాయ్‌లాండ్ కేంద్రంగా పనిచేస్తున్న మయన్మార్ మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. ఆస్పత్రులన్నీ భూకంప బాధితులతో నిండిపోగా.. మిలటరీ సర్కారు ఆంక్షలను విధిస్తోందని.. ఈ విధానం సరికాదంటూ ఐక్య రాజ్య సమితి(ఐరాస) ఆగ్రహం వ్యక్తం చేసింది. సహాయక బృందాలను అడ్డుకోవొద్దని కోరింది.స్కైవిల్లాలో భూకంప శిథిలాల కింద చిక్కుకున్న 29 ఏళ్ల ఓ గర్భిణి.. 12 గంటల పాటు మృత్యువుతో పోరాడింది.

చైనా రెస్క్యూ బృందాలు ఈ ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టగా.. శనివారం రాత్రి ఆ గర్భిణి మూలుగు వినిపించడంతో జాగ్రత్తగా స్లాబును కట్ చేసి, ఆమెను కాపాడారు. మాండలేలోని 'గ్రేట్‌వాల్' హోటల్‌లో మరో గర్భిణిని మయన్మార్ అగ్నిమాపకశాఖ కాపాడింది. మరోవైపు, మాండలే సమీపంలోని బంగారు గనిలో 27 మృతదేహాలను వెలికి తీశామని పియర్స్ టౌన్‌షిప్ మిలటరీ కౌన్సిల్ అధికారులు చెప్పారు. భూకంప మరణాల సంఖ్య 3,034కు చేరుకుందని, థాయ్‌లాండ్ కేంద్రంగా పనిచేస్తున్న డెమోక్రాటిక్ వాయిస్ ఆఫ్ బర్మీస(డీవీబీ) వెల్లడించింది.వ ాండలేలోని 11అంతస్తుల స్కైవిల్లా భవనం ఆరో అంతస్తులో 75 ఏళ్ల వయసున్న ఓ బామ్మ తన కొడుకు, కోడలు, ముగ్గురు మనవరాళ్లతో ఉంటోంది. శుక్రవారం నాటి భూకంపంతో ఆ భవనం కుప్పకూలిపోయింది. ఆ సమయంలో బామ్మ, ఆమె మనవరాళ్లు మాత్రమే ఫ్లాట్‌లో ఉన్నారు. శిథిలాలు మీదపడి రక్తపు గాయాలైనా.. ఆ బామ్మ భయపడలేదు. బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ఓ సుత్తి ఆమె చేతికి దొరికింది. దాన్ని మనవరాళ్లకు ఇచ్చి, గోడలను పగులగొట్టి.. బయటపడాలని సూచించింది. ఆ మనవరాళ్లు కష్టపడి ఓ రంధ్రం చేసి, బయటకు రాగలిగారు. అయితే.. ఆ రంధ్రం చిన్నదిగా ఉండడంతో బామ్మ మాత్రం బయటకు రాలేకపోయారు. అంతలో తదనంతర ప్రకంపనలతో శిథిలాలు మరింత కుంగాయి. అయితే.. బయటకు వచ్చిన ముగ్గురు మనవరాళ్లు సోమవారం రెస్క్యూ బృందాలను వెంట తీసుకొచ్చి, తమ బామ్మను కాపాడుకున్నారు. భూకంపం సంభవించిన రోజు రంజాన్ మాసంలో చివరి శుక్రవారం(జుమాతుల్‌విధా) కావడంతో ముస్లింలు పెద్ద సంఖ్యలో మసీదులకు వెళ్లారు. భూకంపం కారణంగా దేశంలోని 60కి పైగా మసీదులు కూలిపోగా.. వాటిల్లో ప్రార్థనలు చేస్తున్న 700 మంది మృతిచెందినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క రఖైె మసీదులోనే 59 మంది మృతిచెందారని తెలిపింది.

## భారత ఉత్పత్తులకు అమెరికాలో వాత..చుక్క, ముక్కపై ట్రంప్ ఫోకస్..



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షడు తీసుకుంటున్న సుంకాల నిర్ణయాల కారణంగా అనేక దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పుడు ఇదే జాబితాలోకి ఇండియా కూడా చేరిందని చెప్పవచ్చు. ఎందుకంటే ఇరు దేశాల మధ్య పరస్పర సుంకాల విధింపు గురించి ఏప్రిల్ 2న ట్రంప్ ప్రకటించనున్న వేళ కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి.అమెరికా, భారతదేశం మధ్య ఇప్పటివరకు వాణిజ్య సంబంధాలు సజావుగానే జరిగాయి. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పర సుంకాలపై ఏప్రిల్ 2న ప్రకటన చేయనున్న నేపథ్యంలో అనేక చర్చలు వెలుగులోకి వస్తున్నాయి. అమెరికా భారతదేశంతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని భావిస్తోంది. ఆ క్రమంలో 2021-22 నుంచి 2023-24 వరకు, భారతదేశం అమెరికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఆ క్రమంలో వాణిజ్య వస్తువుల ఎగుమతి 18% ఉండగా, దిగుమతులు 6.22% వాటాను మాత్రమే కలిగి ఉన్నాయి. దీంతో పెరుగుతున్న అమెరికా వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు భారతీయ ఉత్పత్తులపై సుంకాలు విధించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సుంకాలు విధిస్తే ఏ రంగాలు ఎక్కువగా ప్రభావితం అవుతాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.అమెరికాకు వస్తువుల ఎగుమతులలో ఆల్కహాల్, వైన్లు, స్పిరిట్స్ అనేవి ముఖ్యమైన రంగాలుగా ఉన్నాయి. ఈ రంగానికి ట్రంప్ పరస్పర సుంకాలను విధించినట్లయితే, సుమారు 122.10% వరకు సుంకం పెరిగే అవకాశం ఉంది. అయితే, భారతదేశం నుంచి ఎగుమతులు కేవలం %వి%19.20 మిలియన్ల రూపాయిలలో ఉంటాయి, కాబట్టి ఈ పెరుగుదల ప్రభావం పరిమితంగా ఉంటుంది.పాల ఉత్పత్తుల ఎగుమతులు సుమారు %వి%181.49 మిలియన్ల విలువ కలిగి ఉంటాయి. ఇవి 38.23% సుంకం పెంపు ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతాయి. దీనివల్ల నెయ్యి, వెన్న, పాలపొడి వంటి ఉత్పత్తుల ధరలు పెరిగి, వాటి మార్కెట్ వాటా తగ్గిపోతుంది.భారతదేశం నుంచి అమెరికాకు 2.58 బిలియన్ డాలర్ల సముద్ర ఆహారం, చేపలు, మాంసం ఎగుమతులు జరుగుతుంటాయి. ఈ ఉత్పత్తులపై 27.83% సుంకం పెరిగితే, ముఖ్యంగా రొయ్యలు పోటీని ఎదుర్కొంటాయి. దీంతో ధరలు పెరిగి, నష్టాలు వచ్చే అవకాశముంది.భారతదేశం నుంచి జంతు మాంసం ఎగుమతుల విలువ %వి%10.31 మిలియన్లు. ఈ రంగానికి కూడా 27.75% సుంకం పెరుగుదల విధిస్తే, ఉత్పత్తుల ధరలు పెరిగి, మార్కెట్ స్థితిపై ప్రభావం ఉంటుంది.ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెర, కోకో ఉత్పత్తులు %వి%1.03 బిలియన్ల విలువ కలిగి ఉంటాయి. ఈ రంగానికి 24.99% సుంకం విధింపు ద్వారా భారతీయ స్నాక్స్, మిఠాయిల ధరలు కూడా పెరిగి, ఉత్పత్తులు పెరిగిన ధరలను ఎదుర్కొంటాయి.పాదరక్షల రంగానికి 15.56% సుంకం పెరుగుదల వల్ల భారతదేశ ఉత్పత్తులు అమెరికా మార్కెట్లో సేల్స్ తగ్గిపోయే ఛాన్సుంది.ఇదే సమయంలో భారతదేశం నుంచి 11.88 బిలియన్ డాలర్ల విలువ ఉన్న వజ్రాలు, బంగారం, వెండి ఎగుమతులు కూడా ప్రభావితమవుతాయి. ఈ రంగం 13.32% సుంకం పెరుగుదలతో భారతీయ ఆభరణాల ధరలు పెరిగి, పోటీ తగ్గుతుంది.పారిశ్రామిక రంగంలో ముఖ్యంగా ఔషధాలపై 10.90% సుంకం పెరుగుతుంది. దీంతో జనరిక్ మందులు, ప్రత్యేక ఔషధాల ధరలు పెరిగి, అమెరికా మార్కెట్లో కష్టాలు వచ్చే అవకాశముంది.కొబ్బరి, ఆవ నూనెలు వంటి తినదగిన నూనెలపై 10.67% సుంకం పెరుగుతుంది. దీనివల్ల ధరలు పెరిగి భారతీయ ఉత్పత్తుల పోటీ తగ్గుతుంది.ఈ రంగాలలో కొత్త సుంకాలు వర్తించవు. ఈ రంగాలలో ఉత్పత్తుల ధరల పెరుగుదల జరగదు. కానీ అమెరికాలో ఎగుమతుల మార్పులు కొనసాగుతాయి.ఈ క్రమంలో ట్రంప్ ప్రధానంగా చుక్క, ముక్కపై ఫోకస్ చేసినట్లు అనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ దీనిపై ఎలాంటి ప్రకటన చేస్తారోనని అనేక మందిలో ఆసక్తి నెలకొంది.

## చైనాతో దోస్తీ కట్టిన యూనస్.. ఇండియాపై కుట్రకు ప్లాన్..



చైనా పర్యటన సందర్భంగా బంగ్లా తాత్కాలిక అధ్యక్షుడు మహమ్మద్ యూనస్ ఇండియాతో శత్రుత్వం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు సంకేతం ఇచ్చాడు. భారతదేశానికి వ్యతిరేకంగా ఆయన మాట్లాడిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. షేక్ హసీనా రాజీనామా తర్వాత భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు క్షీణించాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి ముహమ్మద్ యూనస్ ఎన్నోసార్లు హసీనాకు ఇండియా ఆశ్రయం కల్పించడాన్ని తప్పుబట్టారు. బంగ్లా హిందువుల దాడులు మొదలుకుని ప్రతి విషయంలో ఇండియాకు వ్యతిరేకంగానే నిర్ణయాలు తీసుకుంటూ ముందుకెళుతున్నారు. న్యూఢిల్లీతో ద్వైపాక్షిక సంబంధాలు (%×అఁఋ- ఢీఋఅస్త్రశ్రీఋవంష్ట్ర%) బలపరచుకునేందుకు మేం సిద్ధమంటూనే మరో పక్క చైనా, పాకిస్థాన్‌లతో చేతులు కలిపేందుకు ఆరాటపడుతున్నాడు. తాజాగా చైనా పర్యటన సందర్భంగా డ్రాగన్ మెప్పు పొందేందుకు భారతదేశంపై విషం వెళ్ళగక్కారు.యూనస్ ఇటీవల నాలుగు రోజుల చైనా పర్యటన సందర్భంగా ఇండియాపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పర్యటనలో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలిసి బీజింగ్‌తో తొమ్మిది ఒప్పందాలపై సంతకం చేసిన యూనస్.. చైనాను ఆకర్షించేందుకు భారతదేశంలోని ఏడు ఈశాన్య రాష్ట్రాల గురించి ప్రస్తావించాడు. "భారతదేశంలోని తూర్పు ప్రాంతమైన ఏడు రాష్ట్రాలను సెవెన్ సిస్టర్స్ అని పిలుస్తారు. ఈ రాష్ట్రాలు బంగ్లాదేశ్‌తో భూపరివేష్టితమై ఉన్నాయి. సముద్రాన్ని చేరుకోవడానికి వారికి మరో మార్గం లేదు" అని అన్నారు. ఈ ప్రాంతంలో బంగ్లాదేశ్‌ను "సముద్రానికి ఏకైక సంరక్షకుడు" అని అభివర్ణిస్తూ.. చైనా ఆర్థిక వ్యవస్థ విస్తరణకు ఇదో గొప్ప అవకాశం కావచ్చని వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యుడు సంజీవ్ సన్యాల్ యూనస్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను %శ%లో పోస్ట్ చేశాడు. యూనస్ భారతదేశ ఈశాన్య ప్రాంతాన్ని ఎందుకు ప్రస్తావించారని ప్రశ్నించారు. "భారతదేశంలోని 7 రాష్ట్రాలు భూపరివేష్టితంగా ఉన్నాయని యూనస్ చైనీయులకు బహిరంగంగా విజ్ఞప్తి చేయడం ఆసక్తికరంగా ఉంది. బంగ్లాదేశ్‌లో చైనా పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడం తప్పు కాదు. కానీ ఈశాన్య రాష్ట్రాలను ప్రముఖంగా ప్రస్తావించడంలో ఆంతర్యం ఏమిటి?" అని మండిపడ్డారు.బీజింగ్‌ను మంచి స్నేహితుడిగా చూడటం తమ దేశానికి "ముఖ్యమైనది" అని యూనస్ చైనాలో అన్నారు. అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో సమావేశంలో బంగ్లాలో శాంతి, స్థిరత్వం నెలకొల్పేందుకు డ్రాగన్ సహకరించాలని కోరారు. సమావేశం తర్వాత విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్ట్‌లో పాల్గొనడానికి చైనా కంపెనీలను బంగ్లాదేశ్ స్వాగతించింది. 2.1 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, రుణాలు, గ్రాంట్ల ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. చైనా, బంగ్లా ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగుపడతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగు రోజుల చైనా పర్యటనలో పెకింగ్ విశ్వవిద్యాలయం యూనస్‌కు గౌరవ డాక్టరేట్ పట్టా ఇచ్చి సత్కరించింది.




రెండు భూకంపాల దెబ్బకే మయన్మార్ అతాలాకుతలం అయింది. అలాంటిది జపాన్ పరిస్థితి తలుచుకుంటే జాలి వేస్తుంది. మెగాక్వేక్ వచ్చే అవకాశం ఉందని అక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. మెగాక్వేక్ కారణంగా 3 లక్షల మంది చనిపోయే అవకాశం ఉందని వెల్లడించింది.మయన్మార్‌లో గత శుక్రవారం మధ్యాహ్నం వరుసగా రెండు భూకంపాలు వచ్చిన సంగతి తెలిసిందే. రెక్టార్ స్కేలుపై భూకంప తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపాల కారణంగా మయన్మార్‌లో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. మూడు వేలకు పైగా మంది మరణించారు. మరో మూడు వేలకు పైగా మంది తీవ్రంగా గాయపడ్డారు. వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. భూకంపాలు వచ్చి వారం రోజులు అవుతున్నా.. మయన్మార్ ఇంకా కోలేకపోతోంది. భూకంపాల దాటికి మయన్మార్ పరిస్థితి ఇలా తయారైంది. మరి, మెగాక్వేక్ వస్తే పరిస్థితి ఏంటి? ఊహించడానికే భయంకరంగా ఉంటుంది. అలాంటి భయంకరమైన అనుభవాన్ని జపాన్ చవి చూడబోతోంది. మరికొద్ది రోజుల్లో జపాన్ మెగాక్వేక్ బారినపడే అవకాశం ఉంది. ఈ మేరకు జపాన్ ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. త్వరలో కాటిస్ట్రోఫిక్ మెగాక్వేక్ వచ్చే అవకాశం ఉందని అంది. మెగాక్వేక్ కారణంగా సునామీలు సైతం వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. మెగాక్వేక్ కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని వెల్లడించింది. దాదాపు 3 లక్షల మంది చనిపోయే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో అక్కడి ప్రజల గుండెల్లో ఇప్పటినుంచే వణుకు మొదలైంది. ఎప్పుడు మెగాక్వేక్ వస్తుందోనని భయపడి చస్తున్నారు. కాగా, జపాన్ ప్రభుత్వం గత సంవత్సరం మొదటి సారి మెగాక్వేక్ హెచ్చరికలు జారీ చేసింది.భూకంపం తీవ్రత రెక్టార్ స్కేలుపై 9 నుంచి 7 వరకు ఉండొచ్చని తెలిపింది. ఇక,ప్రపంచంలోనే అత్యధికంగా భూకంపాలు వచ్చే దేశంగా జపాన్ టాప్‌లో ఉంది. ఇక్కడ వచ్చే 80 శాతం భూకంపాలు రెక్టార్ స్కేలుపై 8 నుంచి 9 శాతం నమోదవుతున్నాయి. అత్యంత అరుదుగా మెగాక్వేక్‌లు వస్తుంటాయి. 100 నుంచి 150 సంత్సరాల కొకసారి మెగాక్వేక్‌లు జపాన్‌ను పలకరిస్తూ ఉన్నాయి. రాయిటర్స్ కథనం ప్రకారం.. ఒక వేళ జపాన్‌లో భూకంపం వస్తే పెద్ద ఎత్తున ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. 1.81 ట్రిలియన్ డాలర్ల నష్టం వస్తుంది.

# సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి





**నిజాంపేట్, ప్రజాజ్వాల :**
దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రివర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన టువంటి వాగ్దానం ప్రకారంగా తెల్ల రేషన్ కార్డుదారులకు ఈరోజు (01 ఏప్రిల్ 2025) నుండి సన్నబియ్యం అందజెస్తామని మాటిచ్చారు.. ఆ మాట ప్రకారమే మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా నిజాంపేట్ గ్రామపంచాయతీ రేషన్ షాపు నందు మొదలై,రాజీవ్ గృహకల్ప వద్ద రెండు చోట్ల, ఎస్సీ కాలనీ అంబేద్కర్ స్టాచ్యూ వద్ద అనంతరం ఫేస్ 1 రేషన్ షాప్ల వద్ద సన్న బియ్యం పంపిణిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పంపిణి చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపాటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు కె ఎస్ ఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు శ్రీనివాస్ పరామర్శించిన ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి



**అందోల్, ఏప్రిల్ 01, ప్రజాజ్వాల :**
జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అని ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి అన్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే చీకటి దందా చేస్తున్న బియ్యం మాఫియా నిజాలు వెలుగులోకి వస్తే తమ ఉనికికి ప్రమాదమని తెలిసి ఏకంగా విలేకరులపై భౌతికదాడికి పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే గొంతుకలను తొక్కేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అందోలు మండలం సంగుపేట శివారులో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న మాఫియా సాక్షి టీవీ విలేఖరి జంగం శ్రీనివాస్ పై దాడి చేసి చేయి విరగొట్టిన సంగతి విధితమే. ఈ విషయమై మంగళవారం శ్రీనివాసును పరామర్శించారు. భౌతిక దాడులకు పాల్పడ్డ మాఫియా ముఠాలోని వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోలేకపోయారని, పోలీసు వ్యవస్థ కూడా జర్నలిస్టు దాడులపై స్పందించకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. నిందితుడు ఎంతటి వారినైనా చట్టపరంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్ట్ పై దాడి చేసి ఆరు రోజులు గడుస్తున్న ఇంకా పిడిఎస్ బియ్యం మాఫియాను పోలీసులు అరెస్ట్ చేయకపోవడం ఎంత వరకు న్యాయమని అన్నారు.ఇప్పటికైనా పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలన్నారు.ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు రాచకొండ నాగరత్నం గౌడ్ జంగం మహేష్ రొయ్యల సత్యం రొయ్యల శేఖర్ ఆది అశోక్ మలకల బలరామ్ కుమ్మరి రవీందర్ ఇంతియాజ్ తదితరులు శ్రీనివాసును పరామర్శించారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారి సూచనల మేరకు ఈ రోజు నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ ఆధ్వర్యంలో గాజులరామారంలోని శ్రీ రామ్ నగర్ -బి, సుభాష్ చంద్ర బోస్ నగర్ -బి, పి . పి నగర్, లెనిన్ నగర్,శ్రీనివాస్ నగర్, కైసర్ నగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, గఫ్ఫార్, సమీర్ ఖాన్, అజయ్, శ్రీనివాస్ గుప్తా, అసిఫ్, రెహానా బేగమ్, ఖలీమ్, రహీమ్, బోయిని వెంకటేష్, ఐ మధ్, పటోళ్ల లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

# గండి మైసమ్మలో బరితెగిస్తున్న భవన నిర్మాణదారులు

**-అనుమతులకు మించి వెలుస్తున్న అక్రమ కట్టడాలు**

**-చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు,-చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానిక ప్రజలు**







**దుండిగల్,ప్రజాజ్వాల:**
అక్రమ కట్టడాలకు నిలయంగా దుండిగల్ మున్సిపాలిటీ మారిపోయింది. ఎటు చూసినా ఆకాశ హర్మ్యాలు దర్శనమిస్తున్నాయి. రాత్రికి రాత్రే అనుమతులకు మించి అంతస్తులు కట్టేస్తున్న వైనం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

కానీ చర్యలు తీసుకునే అధికారులు సిబ్బందికి మాత్రం ఎలాంటి ఆశ్చర్యం అనుమానం కలగపోవడమే విడ్డూరంగా మారింది. అందుకు నిదర్శనమే గండిమైసమ్మలోని సర్వే నెంబర్ 168 లో గల నిషేధిత భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మూడు అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మలో బాలాజీ కాలనిలో కూడ బహుళ అంతస్తులు భవన నిర్మాణదారులు పాగా వేశారనే విధంగా నిర్మాణాల జోరందుకుంది. ఇంత పెద్ద భారీ భవనాలకు అనుమతులు మున్సిపాలిటీ ఎప్పుడు ఇచ్చిందా అని ఆరా తీస్తే అసలు ఆయా నిర్మాణదారులు బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు పొందినవారేమీ కాదని, కేవలం మామూలు నివాస ఇళ్లు కోసం అనుమతులు పొందిన వారేనని స్పష్టమైయ్యే సరికి అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. పొంతన లేని పర్మిషన్లతో అంతులేని అంతస్తులు కట్టేస్తున్నా కూడా స్థానిక అధికారులు మున్సిపాలిటి సిబ్బంది కనీసం కన్నెత్తి చూడకపోవడం అనేక అనుమానాలకు తావీస్తుంది. ఓ వైపు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు కోరితే.. దుండిగల్ పరిధిలో అధికారులు ఉద్యోగులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి తమ జేబులు నింపుకునే పని చేస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. జిం2 అనుమతులు ఇచ్చి జిం6 భవన నిర్మాణం చేస్తుంటే అధికారులు మిన్నకుండిపోవడమే నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరి ప్రభుత్వ ఉన్నతాధికారులు దుండిగల్ మున్సిపాలటి పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అంటున్నారు. అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..

# హెచ్ సి యు భూములకు బదులుగా గాజులరామారం భూములను తీసుకోండి

**- సిఎం రేవంత్ రెడ్డి గారికి సిపిఐ సూచన.**




**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల :**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400ఎకరాల భూములను అభివృధి నిమ్మితం టిజీఐ ఐ సి కి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించాడన్ని అన్ని ప్రధానప్రతిపక్షాలు,విద్యార్ధి సంఘాలు,మేధావులు,పర్యావరణ వేత్తలు అభ్యంతరం తెలుపుతుంటే మొండిగా పోవడం ప్రజా పాలన అనిపించుకోదని అది ప్రజల్లో వ్యతిరేకత భావం ఏర్పడుతుందని కావున సిఎం గారు ఆ నిర్ణయాన్ని వెనక్కితీసుకొని ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని అన్నారు. గచ్చిబౌలి,హైదరాబాద్ యూనివర్సిటీ ప్రాంతాలు ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాలని అభివృద్ధి ఒక్క ప్రాంతంలోనే కేంద్రీకృతం కాకుండా నగర వ్యాప్తంగా చేస్తామని సిఎం హామీలు ఇచ్చి నేడు ఆలా చెయ్యకుండా ఒక ప్రాంతానికే పరిమితం కావడం తగదని,కావున సిఎం రేవంత్ రెడ్డి గారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అది నేడు కబ్జాకారుల చేతిలో కబ్జాలకు గురై ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని, కావున సీఎం రేవంత్ రెడ్డి గారు గాజులరామారంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని అభివృద్ధి పరచాలని సిపిఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులందరూ కలిసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి గారికి గాజులరామారం లో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల పైన అవగాహన తీసుకువచ్చి ఇక్కడి ప్రభుత్వ భూములలో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అలా పెట్టుబడులు గాజులరామారం కి వస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలుగా లాభ పడతారని అన్నారు.

# హెల్త్ సూపర్ వైజర్ దారుణ హత్య.. మిరపతోటలో గొడ్డలితో నరికి చంపిన గుర్తు తెలియని దుండగులు

**హైదరాబాద్ - ప్రజాజ్వాల ప్రతినిధి**
సంచలనం సృష్టించిన ఈ హత్య ఘటనతో ఆ ప్రాంత వాసులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది.. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు..సంఘటన స్థలానికి చేరుకున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ మృత దేహాన్ని పరిశీలించారు.. క్లూస్ టీమ్ తో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. హత్యకు కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.. మృతుని కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు.. మహబూబాబాద్ జిల్లాలో దారుణ హత్య జరిగింది.. పార్థసారథి అనే హెల్త్ సూపర్వైజర్ ను గుర్తుతెలియని వ్యక్తులు అతికిరాతంగా గొడ్డలితో నరికి చంపారు.. రోడ్డు పక్కన ఉన్న మిరప తోటలోకి తీసుకెళ్ళిన దుండగులు అతన్ని అతికిరాతకంగా నరికి చంపారు.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరుపుకున్నారు..ఈ హత్య మహబూబాబాద్ మండలం భజనతండా శివారులో జరిగింది.. బైక్ పై ఒంటరిగా వెళ్తున్న పార్థసారథిని గుర్తుతెలియని వ్యక్తులు పక్కనే ఉన్న మిర్చి తోటలోకి తీసుకువెళ్లారు.. అతని అతికిరాతకంగా గొడ్డలితో నరికి తలపై మోది చంపారు..మృతుడు పార్థసారథి స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కాగా ఆయన ప్రస్తుతం దంతాలపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్నారు.. బైక్ పై వెళ్తున్న అతన్ని పథకం ప్రకారం అడ్డగించిన గుర్తుతెలియని దుండగులు ఈ దారుణానికి ఒడిగట్టారుసంచలనం సృష్టించిన ఈ హత్య ఘటనతో ఆ ప్రాంత వాసులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది.. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు..సంఘటన స్థలానికి చేరుకున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ మృత దేహాన్ని పరిశీలించారు.. క్లూస్ టీమ్ తో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. హత్యకు కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.. మృతుని కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు..

# బెట్టింగ్ యాప్స్ వ్యవహారం పై తెలంగాణ సర్కార్ ఫోకస్.. ఐదుగురితో సిట్ ఏర్పాటు..



**హైదరాబాద్ - ప్రజాజ్వాల ప్రతినిధి**
బెట్టింగ్ యాప్ల భరతం పట్టేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. సిట్తో దాని మూలాలను పెకలించేందుకు లోతైన ఇన్విస్టేగేషన్కు ఆదేశించింది. 90రోజుల్లో బెట్టింగ్ యాప్స్ అంతు చూడాలని నిర్ణయించుకుంది. మరి అంతర్జాతీయ మాఫియాతో లింకులున్న బెట్టింగ్ యాప్స్ను మన చట్టాలతో కొట్టగలమా...? సిట్ ఎలాంటి ప్లాన్తో ముందుకు పోతోంది...?బెట్టింగ్ యాప్స్ కేసు తెలంగాణలో పెద్ద సమస్యగా మారింది. ఈ విషయంలోసీరియస్గా ఫోకస్ పెట్టిన తెలంగాణ సర్కార్%ా%ఐదుగురు సభ్యులతో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ను ఏర్పాటు చేసింది. సీఐడీ అడిషనల్ డీజీ ఆధ్వర్యంలో ఈ విచారణ జరుగనుంది. 90 రోజుల్లో నివేదిక సమర్పించాలని డీజీపీ ఆదేశించారు. ఈ బృందంలో ఐజీ రమేష్ రెడ్డి, ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్, డీఎస్పీ శంకర్ ఉన్నారు. ఆన్లైన్ బెట్టింగ్కు సంబంధించిన కేసులను దర్యాప్తు చేసి%ా%.బెట్టింగ్ను నిరోధించే చర్యలను ప్రభుత్వానికి సూచించనుంది. బెట్టింగ్ యాప్స్ క్రికెట్, క్యాసినో గేమ్లను అందుబాటులోకి తెచ్చి కోట్లాది రూపాయలను దోచుకుంటున్నాయి. దీనిపై అనేక ఫిర్యాదులు రావడంతో..హైదరబాద్లో ఇప్పటికే 25 మంది సెలబ్రిటీలు, ఇన్ఫ్లూయెన్సర్లు, 19 మంది యాప్ నిర్వాహకులపై కేసులు నమోదయ్యాయి. ఈ యాప్స్ వల్ల ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యలు కూడా ఇటీవల పెరిగాయి. అందుకే ప్రభుత్వం సిట్ను ఏర్పాటు చేసింది.
సిట్ ముందున్న లక్ష్యాలు..తెలంగాణలో బెట్టింగ్ అన్న పేరు వినిపించకుండా చర్యలు తీసుకోవడం. ఇది ఓరకంగా సిట్కు సవాల్. ఇదంత సులభమైతే కాదు..అలాగని అసాధ్యమూ కాదు. సిట్ బృందం ఆన్లైన్ బెట్టింగ్ కేసులను లోతుగా విచారించి, వీటి వెనుక నిర్వాహకులు, ఆర్థిక మూలాలు, సాంకేతిక వ్యవస్థలను గుర్తించాలి. ఈ యాప్స్ చైనా, దుబాయ్, హాంకాంగ్ నుంచి నడుస్తున్నట్లు సమాచారం ఉంది. ఇవి హవాలా, క్రిప్టోకరెన్సీ ద్వారా డబ్బును తరలిస్తున్నాయి. హైదరాబాద్లో ఒక్క కేసులోనే 100 కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. సిట్ ఈ డబ్బు మార్గాలను ఛేదించి, నేరస్థులను శిక్షించే ఆధారాలను సేకరించాలి. అంతేకాదు, ఈ సమస్యను శాశ్వత పరిష్కారం ఇవ్వడం సిట్ బాధ్యత.అనేక సవాళ్లతో కూడిన దర్యాప్తు ఇప్పుడు సిట్ చేయబోతోంది. బెట్టింగ్ యాప్స్ వెనుక అంతర్జాతీయ మాఫియా నెట్వర్క్లు ఉన్నాయి, వీటిని గుర్తించడం, వాటి సర్వర్లను ట్రాక్ చేయడం సాంకేతికంగా కష్టం. ఈ యాప్స్ స్థానిక ఏజెంట్లు, ఇన్ఫ్లూయెన్సర్ల ద్వారా ప్రచారం చేశారు. వీరిని చట్టపరమైన ఉచ్చులో బిగించడం సులభం కాదు. రాజకీయ ఒత్తిళ్లు కూడా ఈ దర్యాప్తును ప్రభావితం చేయవచ్చు, ఎందుకంటే కొందరు ప్రముఖులు ఈ యాప్స్తో సంబంధం కలిగి ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఐడీ బృందం ఈ అడ్డంకులను అధిగమించి, స్వతంత్రంగా పనిచేయాల్సి ఉంది.

# నాగర్ కర్నూలు జిల్లా గ్యాంప్ రేప్ ఘటనలో సంచలన విషయాలు



**నాగర్ కర్నూలు– ప్రజాజ్వాల ప్రతినిధి**

నాగర్ కర్నూలు జిల్లా గ్యాంప్ రేప్ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏడుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారి క్రైం హిస్టరీని బట్టబయలు చేసే పనిలో పడ్డారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయా?.. నగలు, డబ్బులు కోసం కూడా దోపిడీలు చేశారా?.. అనే కోణాల్లోనూ పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు. నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లిన మహిళపై కొందరు దుండుగులు దారుణానికి ఒడికట్టారు. మొక్కులు తీర్చుకునే క్రమంలో ఓ మహిళ ఆలయంలో నిద్ర చేసేందుకు వెళ్లింది. అర్ధరాత్రి వేళ అక్కడి బాత్రూంలు లాక్ చేసి ఉండటంతో%ళా% కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఆలయ సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి వెళ్లింది. ఆమెకు తోడుగా వెంట వచ్చిన బంధువు కూడా వెళ్లాడు. వారు అలా వెళ్లడాన్ని టెంపుల్ కాంట్రాక్ట్ వర్కర్ గమనించాడు. తన స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు%ళా% సమీప ప్రాంతంలో మద్యం సేవిస్తున్న వారు అక్కడి వచ్చి.. ఆమెను అడ్డగించి అత్యాచారం చేశారు. రాత్రి 12 గంటల ప్రాంతం నుంచి.. తెల్లవారుజామున 3 గంటల వరకు ఒకరి వెంట ఒకరు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆమెతోపాటు వచ్చిన మరో వ్యక్తిపైనా దాడి చేసి బంధించి అత్యంత కరంగా వ్యవహరించారు. అనంతరం బాధితురాలి పుస్తెలతాడు, చెవి కమ్మలు లాక్కున్నారు. వారి నుంచి బయటపడి ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న నాగర్‌కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ స్వయంగా పర్యవేక్షిస్తూ దుర్మార్గుల పనిపట్టారు. ఏడుగుర్ని అదుపులో తీసుకోగా.. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం అదుపులో ఉన్న నిందితులు.. గతంలోనూ నేరాలకు పాల్పడ్డట్లు గుర్తించారు. ఆ దిశగానూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇక.. ఘటనాస్థలాన్ని మల్టీజోన్–2 ఐజీ సత్యనారాయణ పరిశీలించారు. ఊర్కొండపేట గ్యాంగ్‌రేప్ ఘటన దురదృష్టకరం అన్నారాయన. బాధితురాలు నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లడాన్ని నిందితులు ఆసరాగా తీసుకుని.. సామూహిక అత్యాచారం చేశారని వెల్లడించారు ఐజీ సత్యనారాయణ. అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపిస్తామన్నారు. జాతరలు జరిగే ఆలయాల వద్ద గస్తీ పెంచుతామని చెప్పారు.కాగా ఈ కేసులో పోలీసులు.. ఇప్పటివరకు ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మొత్తం ఎంతమంది నిందితులు ఉన్నారనే విషయంపై రెండు, మూడు రోజుల్లో క్లారిటీ రానుంది.

# లిఫ్ట్ ఇస్తామని నమ్మించి.. జర్మనీ యువతిపై అత్యాచారం..



**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**

మనదేశంలో మహిళలకు భద్రత లేదా? విదేశీ మహిళలు దాడులు ఎదుర్కోవాల్సిందేనా? మొన్న కర్నాటక గంగావతిలో జరిగిన దారుణమే, ఇవాళ హైదరాబాద్ శివారు లో జరిగింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ స్టోరీను ఓ సారి లుక్కేయండి మరి.హైదరాబాద్‌లో జర్మనీ యువతిపై అత్యాచార ఘటనలో దర్యాప్తు జరుగుతోంది. ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి కార్‌లో ఎక్కించుకున్నారు ముగ్గురు యువకులు. మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది ఆ జర్మనీ యువతి. ముగ్గురు యువకులు తనపై లైంగిక దాడి చేశారని ఫిర్యాదు చేసింది.మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. తర్వాత పహాడీ షరీఫ్ ప్రాంతంలోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఆమెను బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డారు యువకులు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు పోలీసులు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు.

# వరంగల్ నడిబోడ్డున బాంబు పేలుడు! ఉలిక్కి పడిన నగర జనం

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**



వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో బస్టాండ్ నిర్మాణ సమయంలో అక్రమంగా డిటోనేటర్ పేల్చడంతో ఒక ఆర్టీసీ బస్సు దెబ్బతింది. ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ పేలుడు ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యం ఈ ప్రమాదానికి కారణమని అనుమానం వ్యక్తమవుతోంది. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో అకస్మాత్తుగా పేలిన డిటోనేటర్ స్థానికులందరూ ఉలిక్కిపడేలా చేసింది. బస్టాండ్ నిర్మాణంలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా పేల్చిన డిటోనేటర్ ఈ ప్రమాదానికి కారణమైంది. బండరాళ్లు ఎగిరిపడి ఆర్టీసీ బస్సుపై పడి అద్దాలు పగిలాయి. అయితే ప్రమాద సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపరిపీల్చుకున్నారు. కానీ, పేలుడుపై పోలీసులు విచారణ చేపట్టారు. వరంగల్ నగరం నడిబొడ్డున ఈ ప్రమాదం జరిగింది. మోడల్ బస్టాండ్ నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్లు, అధికారుల ఇష్టారాజ్యం ప్రమాదాలకు కారణంగా మారుతుంది. పిల్లర్ల నిర్మాణం కోసం గుంతలు తీస్తుండగా భూమిలో బండరాళ్లు అడ్డుపడ్డాయి. బండరాళ్లను తొలగించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా డిటోనేటర్లు పెట్టి పేలుళు జరిపారు. పేలుడు ధాటికి రాళ్ళు ఎగిరి చెల్లా చెదురుగా పడ్డాయి. ఓ బండరాయి పక్కనే ఉన్న బస్సుపై పడి అద్దాలు ధ్వంసం అయ్యాయి. అది భూపాలపల్లి డిపోకు చెందిన బస్సుగా తెలుస్తోంది. బస్సుపై హఠాత్తుగా బండరాళ్లు పడడంతో అందులో ప్రయాణికులు అంతా భయభ్రాంతులకు గురయ్యారు. అయితే రాళ్లు వచ్చి పడటంతో బస్సులో ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. ఈ ఘటన జరిగిన తర్వాత ఆలస్యంగా తేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. డిటోనేటర్లు ఎక్కడి నుండి వచ్చాయి? ఎవరు పేల్చారు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంత చల్లటి కబురు చెప్పారండీ.. ఏపీ, తెలంగాణకు వచ్చే 3 రోజులు వానలే వానలు

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**



మండిపోతున్న ఎండల నుంచి ఇక కాస్త ఉపశమనం. ఇవ్వాల్టి నుంచి మూడు రోజులు పాటు తెలంగాణలో వానలు దంచికొడుతాయి. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న ఏపీకి కూడా చల్లని కబురు అందింది. దక్షిణ ఛత్తీస్‌గడ్ నుండి విదర్భ, మరత్వాడ సమీప ప్రాంతంలోని ఆవర్తనం మీదుగా మధ్య మహారాష్ట్ర వరకు కొనసాగుతోన్న ద్రోణి ప్రభావంతో..మరత్వాడ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం ఏర్పడింది. దక్షిణ ఛత్తీస్గఢ్ నుండి విదర్భ, మరత్వాడ సమీప ప్రాంతంలోని ఆవర్తనం మీదుగా మధ్య మహారాష్ట్ర వరకు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఇవాళ(మంగళవారం) తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏప్రిల్ 1 నుండి వచ్చే నాలుగు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుండి నాలుగు డిగ్రీలు తగ్గే అవకాశం ఉంది.మంగళవారం తెలంగాణలోని నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. అదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. అలాగే ఇవాళ(ఏప్రిల్ 1) గరిష్టంగా నిజామాబాద్ లో 41.2 కనిష్టంగా హనుమకొండ లో 35.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. నిన్న(సోమవారం) తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్ నగర్, హైదరాబాద్, ఖమ్మం, నల్లగొండ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి. మరోవైపు మంగళవారం ఏపీలోని 26 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శ్రీకాకుళం జిల్లా–6, విజయనగరం జిల్లా–6, పార్వతీపురంమన్యం జిల్లా–10, అల్లూరి సీతారామరాజు జిల్లా–3, తూర్పుగోదావరి కోరుకొండ మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశముందని తెలిపింది. రేపు(బుధవారం) 28 మండలాల్లో వడగాలులు వీచేందుకు ఛాన్స్ ఉంది.ఎల్లుండి(గురువారం) రాయలసీమ, శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని చెప్పింది. నిన్న(సోమవారం) నంద్యాల(D) గోస్పాడులో 40.3C, కర్నూలు(D) కమ్మరచేడులో 40.2°C, అనంతపురం(D) నాగసముద్రంలో 40°C, వైఎస్సార్(D) గోటూరులో 39.9°C, అనకాపల్లి(D) రావికమతంలో 39.7ీC, మన్యం(D) జియ్యమ్మవలసలో 39.6°C చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# రోడ్డు పక్కన ఉన్న ఈ చెట్లు యమ డేంజర్.. వీటి గాలిని పీల్చుకుంటే ఇక అంతే.!


**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**



ఈ మొక్క ఎక్కడ చూసినా కనబడుతుంది. డివైడర్ల మధ్యనే ఈ మొక్కలు నాటారు. మొక్క నాటిన తరువాత చాలా వేగంగా పెరుగుతుంది. చూడటాని అందంగా కనబడినా.. ఈ పర్యావరణానికి మాత్రం పనికి రాదు. పలు పరిశోధనల్లో ఈ విషయం బయటపడింది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా ఈ మొక్కలు ఎక్కువగా కనబడుతున్నాయి. కోనో కార్పస్ మొక్కల పెంపకాన్ని ఆపాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏ రోడ్డు చూసినా.. కోనో కార్పోస్ మొక్కలు కనబడుతున్నాయి.. హరితహారంలో భాగంగా ఈ మొక్కలను ఎక్కువగా నాటారు.. అయితే.. మొదటి నుంచీ.. ఈ మొక్కల పెంపకంపై వాదం నెలకొంది.. అమెరికాలోని ఫ్లోరిడా తీర ప్రాంతంలో.. ఈ మొక్కలు ఎక్కువగా కనిపిస్తాయి. ఈ మొక్క మన దేశానికి ఎలాంటి సంబంధం లేదు.. అయితే. ఈ మొక్కతో ఎలాంటి లా భాలు లేవు.. చూడడానికి ఏపుగా కనబడుతుంది. ఈ మొక్క ఆకులు.. పశువులు తినవు.. కనీసం పక్షులు కూ డా.. ఈ చెట్టుపై వాలవు.. ఎలాంటి గూళ్లు పెట్టుకోవు.. ఈ చెట్టు నీడన.. పచ్చి గడ్డి కూడా మొలవదు. భూగర్భజలాలు ఎక్కువగా వి నియోగించే.. ఈ మొక్క వేర్లు భూ లోపల అడ్డచ్చే డ్రైనేజీ వ్యవస్థలను. పైపు లైన్లను కేబుళ్లను చీల్చుకొని వెళ్లాయి. అన్నింటికి మించి కోనోకార్పొస్ మనవాళికి శ్వాస కోశ వ్యాధుల ముప్పు వాటిల్లింది. ఇప్పటికే.. పలు దేశాలు ఈ మొక్కను నాటడం లేదు. ఈ మొక్క ప్రతికూల ప్రభా వాలను గుర్తించి.. గతంలో ఈ మొక్క పెంపకాన్ని నిషేదిస్తూ. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది.అయితే చాలావరకు ఈ ఉత్తర్వులు పట్టించుకోకుండా నాటేశారు.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ మొక్కలే కనబడుతున్నాయి. కరీంనగర్‌లో చాలా వరకు 'వీటిని నాటారు.ఇప్పుడు నాలుగైదు మీటర్ల వరకు పెరిగిపోయాయి.. పలువురు సైన్స్ టీచర్లు కూడా.. ఈ మొక్క చాలా డేంజర్ అని చెబుతున్నారు. కానీ పెరిగిన చెట్లను ఏం చేయాలో అధికారులకు అర్థం కావడం లేదు..వి దేశీ మొక్క అయినా కోనోకార్పస్ మన వాతవరణ సమతౌల్యతను దెబ్బతీస్తుందని వృక్ష శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది సముద్ర తీర ప్రాంతాల్లో పెరిగే మడ జాతి మొక్క అని వరిస్తున్నారు. పశువులు, పక్షులకు ఉపయోగపడని ఈ చెట్లు జీవ వై ద్యానికి ముప్పుగా తయారవుతయని శాస్త్రవేత్తులు చెబుతున్నారు. ఈ దేశీ మొక్కలను తొలగించాలని కోరుతున్నారు. మన వాతవరణానికి అలవాటి పడినా.. స్వదేశీ మొక్కలను నాటాలని కోరుతున్నారు. ఈ వి షయం.. ఇప్పుడు.. ఇప్పుడే బయటకు రావడంతో.. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీ లైనంత త్వరగా ఈ చెట్లను నరికి వేసి.. వేరే మొక్కలు నాటాలని కోరుతున్నారు.అంతేకాకుండా.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా. ఈ మొక్కల గురించి ప్రస్తావించారు.

హరితహారం కింద..ఈ మొక్కలే నాటరాని చెప్పారు.. మొక్కలు నాటే విషయం లో జాగ్రత్త లు పాటించాలని ఆయన అంటున్నారు. కోనోకార్పస్ మొక్కతో అనర్థాలు ఎక్కువగా ఉన్నాయని వృక్ష శాస్త్ర అధ్యాపకులు చెబుతు న్నారు.. వీటిని పెంచకూడదని అంటున్నారు. పర్యవరణానికి హానీ చేస్తుందని తెలుపుతున్నారు. అంతేకాకుండా అనారోగ్య సమస్యలు కూడా ఎదురవుతాయని చెబుతున్నారు. ఇదే షయం పరిశోధనలో తెలిసిందని అంటున్నారు.

# పసిడి పరుగు.. దేశంలో ఈరోజు బంగారం ధరలు.. 22, 24 క్యారెట్ల గోల్డ్ తులం ఎంతుందంటే?



**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**

మన దేశంలో పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంటుంది.. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. ఇక వెండి విషయానికొస్తే.. . ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,14,100 వద్ద ఉంది. అయితే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం వెండి ధర కాస్త తక్కువగానే ఉన్నట్టుగా తెలుస్తోంది. మన దేశంలో పెట్టుబడులకు ఎన్నో ఆప్షన్లు ఉన్నాయి. అయితే, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం ఎక్కువ మంది బంగారం లేదా వెండి వంటి లోహాలు, స్థిరాస్తి రంగాలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. మరీ ముఖ్యంగా బంగారం అయితే ఎక్కువగా కొంటూ ఉంటారు. అలాగే, ఇటీవలి కాలంలో పసిడి పరుగులు తట్టుకోలేని ప్రజలు వెండిపై ఆసక్తిని చూపుతున్నారు. దీంతో వెండి ధరలు కూడా పై పైకి పాకుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే ఏప్రిల్ నెల ఆరంభం నుంచే బంగారం ధర సరికొత్త రికార్డును సృష్టిస్తోంది. బంగారం ధర అంతర్జాతీయ మార్కెట్లో భారీగా పెరుగుతోంది. బంగారం ధర భారీగా పెరగడానికి గల కారణాలు..అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ట్రేడ్ వార్ కారణంగా ఏప్రిల్ 2వ తేదీ నుంచి సరికొత్త టారిఫ్ ప్లాన్లను ప్రకటిస్తానని ముందే చెప్పారు. దీంతో ఆర్థిక మార్కెట్లు అన్నింటిలోనూ భయం నెలకొంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్లు సైతం భారీ పతనం దిశగా వెళ్తున్నాయి. ఈ దెబ్బతో బంగారం ధర కొండెక్కి కూర్చుంది.భారతదేశంలో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,285లు ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.8,511లుగా ఉంది. అలాగే, 18 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ. 6,964.ల ధర పలుకుతోంది.ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది. కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది.మన దేశంలో పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంటుంది.. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. ఇక వెండి విషయానికొస్తే.. . ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,14,100 వద్ద ఉంది. అయితే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం వెండి ధర కాస్త తక్కువగానే ఉన్నట్టుగా తెలుస్తోంది.




## ప్రీతీ పాప జట్టులో భారీ మార్పులు! ఆసీస్ ఆల్ రౌండర్ అవుట్ ముంబై మాజీ హిట్టర్ ఇన్?

పంజాబ్ కింగ్స్ జట్టులో గణనీయమైన మార్పులు జరుగనున్నాయి. గ్లెన్ మాక్స్‌వెల్, అజ్మతుల్లా ఒమర్జాయ్ గత మ్యాచ్‌లో విఫలమైన కారణంగా, వారి స్థానాల్లో నేహాల్ వధేరా, ఆరోన్ హార్డీకి అవకాశం ఇచ్చే అవకాశముంది. హార్డీ ఆల్‌రౌండర్‌గా జట్టుకు సమతుల్యతను తీసుకురావొచ్చు. గెలిచి 2025 టైటిల్ రేసులో ముందుకు వెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025లో పంజాబ్ కింగ్స్ తమ రెండో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. ఏప్రిల్ 1న లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగే ఈ పోరులో తమ విజయ పరంపరను కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గుజరాత్ టైటాన్స్ తో జరిగిన గత మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ అద్భుతంగా రాణించింది. అయితే భారీ లక్ష్యాన్ని చేధించే క్రమంలో గుజరాత్ 11 పరుగుల తేడాతో ఓటమిని మూటగట్టుకుంది.ఈ మ్యాచ్‌లో %ాదీఖా% తమ ఆటను మెరుగుపరిచేందుకు కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. ముఖ్యంగా, తక్కువ స్కోరుకే అవుటైన గ్లెన్ మాక్స్‌వెల్, నిరాశపరిచిన బౌలర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ స్థానాల్లో కొత్త ఆటగాళ్లకు అవకాశం కల్పించే అవకాశాలు ఉన్నాయి.గ్లెన్ మాక్స్‌వెల్ 2025లో తరపున తిరిగి జట్టులోకి వచ్చినా, తన తొలి మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. అతని అకాల వికెట్ పంజాబ్ మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీసింది. అందువల్ల, అతని స్థానాన్ని మరింత నమ్మకమైన బ్యాటర్‌తో భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.అదే సమయంలో, ముంబై ఇండియన్స్ (%వీ×%) మాజీ మిడిల్ ఆర్డర్ హిట్టర్ నేహాల్ వధేరా మంచి ఎంపికగా కనిపిస్తున్నారు. అతను గత సీజన్‌లో 45 సగటుతో, 141.4 స్ట్రైక్ రేటుతో రాణించాడు.అజ్మతుల్లా ఒమర్జాయ్ గత మ్యాచ్‌లో పూర్తిగా విఫలమయ్యాడు. అతను కేవలం 2 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి వికెట్ కూడా తీయలేదు. బ్యాటింగ్‌లో కూడా ఆకట్టుకోలేకపోయాడు. దీంతో అతని స్థానాన్ని మరో బౌలింగ్ ఆల్‌రౌండర్‌తో భర్తీ చేయాల్సిన అవసరం ఏర్పడింది.ఆరోన్ హార్డీ కి సరైన ఎంపిక అవుతాడు. అతను ఒక మంచి ఆల్‌రౌండర్‌గా రాణించగలడు.




ఈ లోపే సిరాజ్ భాయ్ ఓ అమ్మాయిని ఇష్టపడినట్లు తెలుస్తోంది. ఆ అమ్మాయి సాధారణ అమ్మాయి కాదు.. వరల్డ్ వైడ్‌గా గుర్తింపు ఉన్న గ్లామర్ గర్ల్. సిరాజ్ ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతున్నాడు మియా భాయ్. అయితే.. రిసెంట్‌గా సిరాజ్ ఓ అమ్మాయి ఫోటోకు ఇన్‌స్టాగ్రామ్‌కు లైక్ కొట్టాడు. సాధారణంగా క్రికెటర్లు ఏ చిన్న పని చేసినా.. అది హైలెట్ అయిపోతుంది, నెటిజన్ల దృష్టిని ఇట్టే ఆకర్షించేస్తుంది. ఇప్పుడు సిరాజ్ ఓ అందమైన అమ్మాయి ఫోటోకు లైక్ చేయడం కూడా వైరల్‌గా మారింది. ఇంతకీ సిరాజ్ లైక్ చేసిన ఆ అమ్మాయి ఎవరంటే.. ఆమె పేరు హనీన్ హమందోష్. ఈమె సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్. లిబియాకు చెందిన అమ్మాయి. బ్రెజిల్‌లో కూడా చాలా కాలం నివశించింది. ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటోంది. కంటెంట్ క్రియేటర్‌గా, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌గా మంచి పాపులారిటీని సంపాదించుకుంది. మన హీరోయిన్లు ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండేందుకు ఇన్‌స్టాలో ఎలాగైతే ఫోటోలు పెడుతుంటారో.. తన కూడా అలానే అందమైన ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాలో ఆమెకు ఏకంగా 650 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆమె ఓ 8 మందిని మాత్రమే ఫాలో అవుతుంది. తాజాగా ఆమె పెట్టిన ఫోటోలకు సిరాజ్ లైక్ కొట్టడం ఇక్కడ ఆసక్తిగా మారింది.

## రేయ్ ఎవడ్రా నువ్వు.. కోహ్లీ రెస్టారెంట్‌లో CSK జెర్సీ.. కింగ్ ఎపిక్ రియాక్షన్ వైరల్!



విరాట్ కోహ్లీ తన రెస్టారెంట్‌లో %జూఖ% జెర్సీ ధరించిన అభిమానిని చూసి సరదాగా స్పందించాడు. ఈ సంఘటన వీడియోగా రికార్డ్ అయ్యి సోషల్ మీడియాలో వైరల్ అయింది. %=జదీ–జూఖ% పోటీ మైదానం బయట కూడా అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. %=జదీ% ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది.విరాట్ కోహ్లీ మైదానంలో ఎంత అగ్రెసివ్ ఆటగాడో, అదే విధంగా ఆట వెలుపల సరదాగా ఉండటానికి కూడా పేరుగాంచాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) మాజీ కెప్టెన్, ప్రస్తుత ఐకాన్ ఆటగాడు కోహ్లీ తన సొంత రెస్టారెంట్ 'వన్8 కమ్యూన్' లో ఇటీవల సందర్శనకు వెళ్లాడు. అతనితో పాటు టిమ్ డేవిడ్, ఫిల్ సాల్ట్ వంటి క్రికెటర్లు కూడా ఉన్నారు. ఈ సందర్శనలో ఓ సరదా సంఘటన చోటు చేసుకుంది, అది సోషల్ మీడియాలో వైరల్ అయింది. కోహ్లీ రెస్టారెంట్‌లోకి ప్రవేశించగానే, అతని కళ్లు వెంటనే ఓ ఆసక్తికర దృశ్యాన్ని గుర్తించాయి. ఒక అభిమాని %=జదీ% జెర్సీ ధరించి ఉండగా, అతడి పక్కనే మరో అభిమాని %జూఖ% (చెన్నై సూపర్ కింగ్స్) జెర్సీ ను ధైర్యంగా వేసుకొని ఉన్నాడు. కోహ్లీ వెంటనే అతనిపై చూపు పెట్టి, తన చిరునవ్వుతో సరదాగా స్పందించాడు. అతని ఆ రియాక్షన్ చూసిన అభిమానులు, అతడితో పాటు ఉన్న క్రికెటర్లు నవ్వకుండా ఉండలేకపోయారు.ఈ సరదా క్షణం కెమెరాలో బంధించబడింది. ఆ వీడియో వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. అభిమానులు ఈ క్లిప్‌ను తెగ షేర్ చేస్తున్నారు. కోహ్లీ చేసిన ఈ చిన్న సరదా చర్యను అభిమానులు ఎంతో ఆస్వాదిస్తున్నారు.కోహ్లీ %జూఖ% జెర్సీతో ఉన్న అభిమానిపై సరదాగా ట్రోల్ చేసినా, మైదానంలో %=జదీ% అసలు నమ్మశక్యంగా 50 పరుగుల తేడాతో %జూఖ%ను ఓడించింది. ఈ విజయం మరింత ప్రత్యేకం ఎందుకంటే, చెన్నైలోని చెపాక్ స్టేడియంలో 17 సంవత్సరాల తర్వాత %=జదీ%కు వచ్చిన తొలి విజయం.ఈ గెలుపుతో %=జదీ% ఇప్పుడు రెండు మ్యాచ్‌లలో రెండు విజయాలు నమోదు చేసి, %ఖూా% 2025 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. మైదానంలో రాణించడంతో పాటు, కోహ్లీ తన ఆటను కూడా మరింత మెరుగుపరచుకుంటున్నాడు.కోహ్లీ ఇప్పటికే %ఖూా% 2025 సీజన్‌లో 90 పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ స్టైల్ చూస్తే, ఈ సీజన్‌లో %=జదీ% గెలుపును అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టమవుతోంది. కోహ్లీ తన దెబ్బకు బౌలర్లను చీల్చేస్తూ, ఆకాశమే హద్దుగా పరుగులు సాధించేందుకు సిద్ధంగా ఉన్నాడు. తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 2న గుజరాత్ టైటాన్స్‌తో చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే, మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది. ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న %=జదీ%, మిగతా జట్లకు గట్టి పోటీ ఇవ్వనుందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## హిట్ మ్యాన్ పై అంబానీ వైఫ్ ఫైర్.. ఇలా అయిపోయావ్ ఏంటి రోహిత్?



ముంబై ఇండియన్స్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించినా, రోహిత్ శర్మ ఫామ్‌పై చర్చ ఎక్కువగా సాగుతోంది. మ్యాచ్ తర్వాత నీతా అంబానీ, రోహిత్‌తో సీరియస్ డిస్కషన్ జరిపినట్లు కనిపించడంతో, ఈ సంఘటన వైరల్‌గా మారింది. %ఖూా% 2025లో ఇప్పటివరకు రోహిత్ కేవలం 21 పరుగులే చేయడం, జట్టుకు సహాయపడలేకపోవడం అభిమానుల్లో ఆందోళన పెంచింది. ముంబై విజయాలతో ముందుకు సాగుతున్నా, రోహిత్ తన ఫామ్ తిరిగి పొందకపోతే భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. 2025లో ముంబై ఇండియన్స్ (%వీ×%) చివరికి విజయం సాధించింది. వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ )పై 8 వికెట్ల తేడాతో ఘనవిజయం నమోదు చేసి సీజన్‌లో తమ మొదటి గెలుపును ఖాతాలో వేసుకుంది. అయితే ఈ విజయాన్ని మించేలా మరో విషయం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. అదే ముంబై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో ఫ్రాంచైజీ యజమాని నీతా అంబానీ సీరియస్ డిస్కషన్! మ్యాచ్ తర్వాత స్టేడియంలో రోహిత్ శర్మ, నీతా అంబానీ కలిసి మాట్లాడుకుంటూ కనిపించారు. అయితే, ఆ సమయంలో నీతా అంబానీ కాస్త సీరియస్‌గా ఉన్నట్లు కనిపించడంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. "ఏమైందయ్యా నీకు?" అన్నట్లుగా ఆమె రోహిత్ శర్మ ఫామ్ గురించి గంభీరంగా చర్చించినట్లుగా అనిపించింది.%ఖూా% 2025 సీజన్‌లో రోహిత్ శర్మ పూర్తిగా లయ తప్పాడు. ఇప్పటివరకు ముంబై ఇండియన్స్ మూడు మ్యాచ్‌లు ఆడగా, రోహిత్ బ్యాట్ నుండి కేవలం 21 పరుగులే వచ్చాయి. చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%)తో జరిగిన తొలి మ్యాచ్‌లో డకౌట్, గుజరాత్ టైటాన్స్ తో జరిగిన రెండో మ్యాచ్‌లో తక్కువ స్కోరు, కేకేఆర్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లోనూ అతని బ్యాటింగ్ విఫలమవ్వడంతో అతనిపై ఒత్తిడి మరింత పెరిగింది.రోహిత్ గతంలో ముంబై ఇండియన్స్‌కు ఎన్నో విజయాలు అందించాడు, ఐదు టైటిళ్లు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ, ప్రస్తుతం ఫామ్ కోల్పోవడం, కెప్టెన్సీ కోల్పోవడం, ఆ తర్వాత కూడా తక్కువ పరుగులతో జట్టుకు లబ్ధి చేకూర్చలేకపోవడం, అభిమానుల్లో అసంతృప్తిని పెంచింది.రోహిత్ శర్మ ఫామ్ గురించి చర్చించుకుంటున్నా, ముంబై ఇండియన్స్ జట్టు మాత్రం తమ మూడో మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన ఇచ్చింది. కేకేఆర్ 16.2 ఓవర్లలో 116 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ముంబై బౌలర్లు గట్టి దెబ్బ కొట్టారు. ముఖ్యంగా అశ్విని కుమార్ 4 వికెట్లు, దీపక్ చాహర్ 2 వికెట్లు తీసి కోల్‌కతా బ్యాటింగ్ లైనప్‌ను తుడిచిపెట్టేశారు.


ఓవరాల్‌గా, కేకేఆర్ 45 పరుగుల వ్యవధిలోనే 5 కీలక వికెట్లు కోల్పోయింది. ఇది వారి ఓటమికి ప్రధాన కారణమైంది. ముంబై ఇండియన్స్ ఈ అవకాశాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని, 8 వికెట్ల తేడాతో విజయాన్ని ఖాతాలో వేసుకుంది.ఈ విజయంతో ముంబై ఇండియన్స్ తమ %ఖూా% 2025 సీజన్‌లో మొదటి పాయింట్లను సాధించింది. కానీ, రోహిత్ శర్మ ఫామ్‌పై ఉన్న అనుమానాలు ఇంకా తొలగలేదని చెప్పాలి. మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన రోహిత్, తదుపరి మ్యాచుల్లో మంచి ఇన్నింగ్స్ ఆడకపోతే, జట్టులో అతని స్థానంపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది.

## టేబుల్ టాప్ లో ఉన్న బెంగళూరుపై సెహ్వాగ్ ట్రోల్! ఇప్పుడే ఫోటోలు తీసుకోండి అంటూ సెటైర్..



అగ్రస్థానంలో నిలిచినప్పటికీ, వీరేంద్ర సెహ్వాగ్ వారిపై వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. "గరీబ్ జట్టు" అంటూ, టైటిల్ గెలుచుకోని ఫ్రాంచైజీలను ఎగతాళి చేశారు. RCB ఫైనల్‌కు మూడు సార్లు చేరుకున్నా, ఇప్పటివరకు టైటిల్ సాధించలేకపోయింది. సెహ్వాగ్ వ్యాఖ్యలు RCB అభిమానుల్లో ఆగ్రహం రేపినా, ప్రస్తుత ఫామ్‌ని నిలబెట్టుకుంటే టైటిల్ గెలిచే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.2025 సీజన్ ఆసక్తికరంగా సాగుతోంది. ఇప్పటివరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) అద్భుత ప్రదర్శనతో రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని ఆక్రమించింది. అయితే, భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ RCB పై విరుచుకుపడ్డాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియోలో, RCB ని 'గరీబ్' (పేద) జట్టు అని సెహ్వాగ్ ఎగతాళి చేశాడు. %=జదీ% అగ్రస్థానంలో నిలిచిన నేపథ్యంలో సెహ్వాగ్ చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. "గరీబోన్ కో భీ తో రెహ్నే దే, ఫోటో లే థోడి దేర్. పటా నహీ కిత్నీ దేర్ గరీబ్ లోగ్ ఉపర్ రహేంగే" అని క్రిక్‌బజ్ చాట్‌లో మాట్లాడుతూ సెహ్వాగ్ పేర్కొన్నాడు. (పేద జట్లు ఐపీఎల్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండనివ్వండి, ఫోటోలు క్లిక్ చేసుకోనివ్వండి. వారు ఎంతకాలం అగ్రస్థానంలో ఉంటారో ఎవరికి తెలుసు?) అంటూ తనదైన వ్యంగ్యశైలిలో RCB ని ట్రోల్ చేశాడు. ఇప్పటి వరకు ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకోలేదు. 2008లో ప్రారంభమైన లీగ్‌లో 18 సీజన్లు గడిచినా, ఇప్పటికీ టైటిల్ నెగ్గలేకపోయిన ప్రీమియర్ ఫ్రాంచైజీగా ఇది నిలిచింది. సెహ్వాగ్ తన వ్యాఖ్యల్లో ఈ విషయాన్నే ప్రస్తావించాడు. "ఒక్క ట్రోఫీ కూడా గెలవని వారిని నేను 'గరీబ్' అంటున్నాను" అని స్పష్టంగా చెప్పాడు.అయితే, "నేను డబ్బు గురించి మాట్లాడుతున్నానని అనుకోవద్దు. అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు సంపన్నమైనవే. ఒక్కో జట్టు ఏడాదికి 400-500 కోట్లు సంపాదిస్తోంది. నేను ఆర్థికంగా పేదవాళ్లను చెప్పడం లేదు, ఐపీఎల్ టైటిల్ గెలవలేని జట్లను 'గరీబ్' అని అంటున్నాను" అంటూ తన వ్యాఖ్యను వివరించాడు.ప్రస్తుత %ఖూా% జట్లలో %=జదీ%తో పాటు పంజాబ్ కింగ్స్ (%ాదీఖా%), ఢిల్లీ క్యాపిటల్స్ (%ణజ%), లక్నో సూపర్ జెయింట్స్ (%ూా+%) కూడా ఇప్పటివరకు ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకోలేదు. అయితే, 2022లో మాత్రమే లీగ్‌లోకి ప్రవేశించింది, కాబట్టి వారి ప్రయాణం ఇంకా ప్రారంభదశలో ఉంది. కానీ, మూడు ఫ్రాంచైజీలూ 16 సంవత్సరాలుగా ఐపీఎల్ టైటిల్ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాయి.

## కోహ్లీ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్.. చివరి మ్యాచ్ ఎప్పుడనేది తేల్చేసిన కింగ్..



తాజాగా సైనా నెహ్వాల్‌తో కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ కోహ్లీ, 2027 వన్డే ప్రపంచ కప్ గెలవాలనే తన కోరికను వెల్లడించాడు. తాను 2027లో ప్రపంచ కప్ గెలవడానికి ప్రయత్నిస్తానని కోహ్లీ తెలిపాడు. ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న విరాట్, 2027 వన్డే ప్రపంచ కప్‌లో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాలని భావిస్తున్నాడు. దక్షిణాఫ్రికాలో జరగనున్న ఈ టోర్నమెంట్ కోసం కోహ్లీ ఇప్పటి నుంచే సన్నద్ధం అవుతున్నాడని అభిమానులు భావిస్తున్నారు. భారత జట్టు లెజెండరీ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ గురించి ఓ కీలక వార్త బయటకు వస్తోంది. ఇటీవల విరాట్ కోహ్లీ ఒక కార్యక్రమంలో సైనా నెహ్వాల్‌తో కలిసి కనిపించాడు. విరాట్ కోహ్లీ ఫూచర్ ప్లాన్స్ గురించి ఈ కార్యక్రమంలో ప్రశ్నించారు. దీనిపై విరాట్ కోహ్లీ ఇచ్చిన సమాధానం భారత అభిమానులందరినీ, విరాట్ అభిమానులను ఎంతో సంతోషపరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ కార్యక్రమంలో విరాట్ కోహ్లీ మాట్లాడుతూ, నాకు తెలియదు, బహుశా నేను 2027 ప్రపంచ కప్ గెలవడానికి ప్రయత్నిస్తాను' అంటూ చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ ఈ విషయం చెప్పగానే, అక్కడ ఉన్న వారందరూ చాలా సంతోషించారు. విరాట్ కోహ్లీ ప్రకటన తర్వాత, విరాట్ కోహ్లీ తదుపరి చూపు 2027 వన్డే ప్రపంచ కప్ ఆడి గెలవడం అని స్పష్టంగా కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

భారత జట్టు దిగ్గజ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ గురించి మాట్లాడుకుంటే, కొద్ది రోజుల క్రితం, ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టును ఓడించిన భారత జట్టు.. ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను ముచ్చటగా మూడోసారి గెలుచుకుంది. ఇందులో విరాట్ కోహ్లీ కూడా భాగస్వామ్యమయ్యాడు. అంటే, విరాట్ కోహ్లీ రెండవ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నాడన్నామాట. ఛాంపియన్స్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 218 పరుగులు చేశాడు. ఇందులో పాకిస్తాన్, ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టైటిల్‌ను కూడా గెలుచుకున్నాడు. విరాట్ కోహ్లీకి తదుపరి చూపు 2027 వన్డే ప్రపంచ కప్.

వన్డే ప్రపంచ కప్ దక్షిణాఫ్రికాలో జరగుతోంది. అక్కడ వన్డేల్లో విరాట్ కోహ్లీ రికార్డు అద్భుతంగా ఉంది. దీని అర్థం విరాట్ కోహ్లీ ఉద్దేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయని తెలుస్తోంది. మరి విరాట్ కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ గెలుస్తాడో లేదో కూడాలి.విరాట్ కోహ్లీ ఇప్పటివరకు నాలుగు వన్డే ప్రపంచ కప్‌లు ఆడాడు. ఇప్పటివరకు ఒకే ఒక ప్రపంచ కప్‌ను గెలుచుకోగలిగాడు. 2011లో భారతదేశంలో జరిగిన వన్డే ప్రపంచ కప్‌లో విరాట్ కోహ్లీ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఫైనల్‌లో 35 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీ కళ్ళు 2027 వన్డే ప్రపంచ కప్ పై ఉన్నాయని తాజాగా ఓ కార్యక్రమంలో చెప్పిన సంగతి తెలిసిందే.




బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. దేశంలో బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుకుంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది. బుధవారం ఉదయం ఆల్‌టైమ్ రికార్డు ధరకు బంగారం చేరుకుంది. నమోదైన వివరాల ప్రకారం.. 24 క్యారట్ల బంగారంపై రూ. 1,040 పెరగగా, 22 క్యారట్ల బంగారంపై రూ. 950 పెరిగింది. దీంతో దేశంలో 24 క్యారట్ల బంగారం ధర రూ. 87 వేలకు చేరగా.. 22 క్యారట్ల బంగారం రూ.79,050గా నమోదైంది. ఇక కేజీ వెండి ధర రూ. 97,302గా ఉంది. బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. అంతేకాదు బంగారం ధర బడ్జెట్ అనంతరం మరింత భారీగా పెరిగింది. ప్రస్తుతం బంగారం ధర చరిత్రలో మొదటిసారిగా రూ. 87 వేల మార్కుకు చేరుకుంది. ధరల పెరుగుదల ఇలానే కంటిన్యూ అయితే.. అతి త్వరలోనే లక్ష రూపాయలు దాటడం ఖాయంగా కనిపిస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు . ప్రధానంగా బంగారం ధరలు పెరగడానికి ముఖ్య కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరలేపిన వాణిజ్య యుద్ధమేనని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు స్టాక్ మార్కెట్లు కూడా భారీగా పతనం అవుతున్నాయి. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ తోడుకావడంతో బంగారం విక్రయాలు పెరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో.. 10 గ్రాములు 24 క్యారట్ల బంగారం ధర రూ.87 వేలు ఉండగా.. 22 క్యారట్ల బంగారం రూ.79,050గా నమోదైంది. వెండి ధర నాలుగు రోజుల తరువాత పెరిగింది. ఇవాళ కిలో వెండిపై రూ. వెయ్యి పెరిగి రూ. 97,302 వద్ద కొనసాగుతోంది.

## అదానీ నివేదికపై కట్టుబడి ఉన్నాం..




భారత్‌లో రెండో అతిపెద్ద ధనవంతుడు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు సహా తాము విడుదల చేసిన అన్ని నివేదికలకూ ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని అమెరికన్ మార్కెట్ రీసెర్చ్, షార్ట్ సెల్లింగ్ కంపెనీ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వ్యవస్థాపకులు నాథన్ ఆండర్సన్ అన్నారు. అదానీ గ్రూప్ కంపెనీల అక్రమాలకు సంబంధించి మీడియాలో పలు కథనాలు వచ్చిన నేపథ్యంలోనే తామూ దర్యాప్తు ప్రారంభించామన్నారు. మీడియా కథనాల్లో ప్రస్తావించిన అవకతవకలపై ఆధారాల కోసం అన్వేషించామన్నారు. కానీ, హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌ను మూసివేస్తున్నట్లు నాథన్ ఆండర్సన్ ఈ ఏడాది జనవరిలో ప్రకటించి అందరినీ విస్మయపరిచారు. బలమైన ఒత్తిళ్ల వల్లే ఆయన దుకాణం కట్టేశారన్న ఊహాగానాలు గుప్పుమన్నాయి. అయితే, తమను ఎవరూ బెదిరించలేదని.. కేవలం పనిభారం వల్లే ఆ నిర్ణయం తీసుకున్నట్లు పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు. "అదేమైనా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ లేదా వస్తు తయారీ అయితే దాన్ని ఇతరులకు విక్రయించవచ్చు. కానీ, నా పని మార్కెట్ పరిశోధన. దాన్ని ఇతరులకు అప్పగించలేను కదా. అందుకే సంస్థను మూసివేయాల్సి వచ్చింది. అయితే, నాతో పనిచేసిన బృందం కొత్త సంస్థను ప్రారంభిస్తే గనుక వారికి అవసరమైన మద్దతును సంతోషంగా అందిస్తా"నని ఆండర్సన్ పేర్కొన్నారు.




## ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




స్టాక్ మార్కెట్లు లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. కొంతకాలంగా వరుసగా విక్రయాలు సాగిస్తూ వస్తున్న విదేశీ మదుపర్లు మంగళవారం గేర్ మార్చారు. 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన షేర్లను కొనుగోలు చేశారు. బుధ, గురు వారాలలో ఆర్బీఐ ద్రవ్య పరపతి మీటింగ్ జరగనుంది.అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాల కారణంగా దేశీయ సూచీలు బుధవారం అనిశ్చితిలో కొనసాగుతున్నాయి. లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. కొంతకాలంగా వరుసగా విక్రయాలు సాగిస్తూ వస్తున్న విదేశీ మదుపర్లు మంగళవారం గేర్ మార్చారు. 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన షేర్లను కొనుగోలు చేశారు. బుధ, గురు వారాలలో ఆర్బీఐ ద్రవ్య పరపతి మీటింగ్ జరగనుంది. కీలక వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. మంగళవారం ముగింపు (78, 583)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 120 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో 158 పాయింట్ల లాభంతో 78, 437 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 1 పాయింట్ స్వల్ప లాభంతో 23, 740 వద్ద కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ మాత్రం స్పష్టమైన లాభాలతో ఉన్నాయి.సెన్సెక్స్‌లో ఐజీఎల్, ఎన్‌సీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఏంజెల్ వన్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆసియన్ పెయింట్స్, నెస్లే, ఫియోనిక్స్ మిల్స్, బర్గర్ పెయింట్స్ షేర్లు భారీ నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 656 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 248 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ ప్రస్తుతానికి 87.14గా ఉంది.







## డాలర్‌తో పోలిస్తే ఆల్ టైం కనిష్టానికి రూపాయి.. ఎందుకంటే..

కెనడా, మెక్సికో, చైనాలపై ట్రంప్ సుంకాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం భయాలను రేకెత్తించాయి. దీంతో సోమవారం (ఫిబ్రవరి 3, 2025) భారత రూపాయి విలువ 67 పైసలు తగ్గి %ఖూ% డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్ట స్థాయి 87.29కి చేరుకుంది.

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%నశీఅఖుశ్రీన తీబఎజూ%) ఇటీవల పలు దేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 2025 ఫిబ్రవరి 3న భారత రూపాయి (%×అనఋుఅ =బజూవవ%) డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

ట్రంప్ బెదిరింపులు.. టంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది.

.ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, 1.2261, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు.ఈ సుంకాల విషయంలో..ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మార్పు మీరే గమనిస్తారు!



ఈ మధ్య కాలంలో పిల్లలను పెంచడం చాలా సవాలుగా మారింది. ఉద్యోగం, వృత్తి, వ్యాపారాల్లో తల్లిదండ్రులు బిజీగా ఉండడం వల్ల పిల్లలను సరైన రీతిలో పెంచలేకపోతున్నారు. వారికి సరైన గైడెన్స్ ఇవ్వలేకపోతున్నారు. అలాగే క్రమశిక్షణ నేర్పించలేకపోతున్నారు. దీని కారణంగా పిల్లలు పెరుగుతున్న కొద్దీ మొండిగా, కోపంగా మారుతున్నారు. వారిని అదుపులో ఉంచడం, చెప్పిన మాటను వినేలా చేయడం సవాలుగా మారుతోంది. దీంతో పిల్లల మొండితనం ఎలా కంట్రోల్ చేయాలో తెలియక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. అయితే పిల్లలు తమ మాట వినేలా చేయాలంటే తల్లిదండ్రులు వారిపట్ల వ్యవహరించే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తల వల్ల పిల్లల తీరులో మార్పు వస్తుంది. అలాగే పిల్లలు మొండిగా కాకుండా మృదువుగా మారతారు. ఆ జాగ్రత్తలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. "పిల్లలకు ఏ వయసులో టీ, కాఫీలు ఇవ్వాలో తెలుసా?" భయపెట్టడం, బెదిరించడం చేయడకూడదు పిల్లల మొండితనం పోవాలంటే వారితో సానుకూలంగా మాట్లాడాలి. వారిని భయపెట్టడం, బెదిరించడం, వాదించడం, వారిని కొట్టడం వంటివి చేయకూడదు. పిల్లలకు చెడు అలవాట్లపై ఒక అవగాహన కల్పించాలి. ఒకవేళ వారుతప్పుగా ప్రవర్తిస్తున్నట్లైతే.. వారికి మంచి ఏదో చెడు ఏదో ఒక స్నేహితుడి మాదిరిగా చెప్పడానికి ప్రయత్నించండి. ఇలా చేయడం వల్ల వారికి మంచి చెడులపై అవగాహనతో పాటు మొండితనం కూడా వెళ్ళిపోతుంది."బిజీగా ఉన్నారని పిల్లల లంచ్ ఇవి పెట్టడం చాలా డేంజర్..తల్లి తెలుసుకోవాల్సిన మొదటి విషయం ఇదే!" పిల్లలకు రూల్స్ పెట్టడం, బెదిరించడం కఠినంగా వ్యవహరించడం వల్ల వారు ఒత్తిడికి లోనవుతారు. దీని కారణంగా వారు ఒంటరిగా ఉన్న సమయాల్లో కలత చెందుతారు. అందుకే పిల్లలను అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలి. వారిని ప్రతి పనిలోనూ ప్రేరేపించాలి. బాగా చదివితే బహుమతులు ఇవ్వడం, లేదా కొనిస్తామని చెప్పడం చేయాలి. ఇలా చేయడం వల్ల వారిలో మంచి ప్రవర్తన, మంచి ప్రదర్శన కారణంగా బహుమతులు దొరుకుతాయని నమ్మకం ఉంటుంది. నో అంటే నో పిల్లలకు ఇంట్లో కొన్ని రూల్స్ పెట్టినపుడు ఆ రూల్స్‌కు కట్టుబడి ఉండాలి. ఒకసారి నో చెప్పిన మాటపై లేదా వ్యవహారంపై నో అంటే నో అనే ధోరణితో ఉండాలి. వారు ఎంత మారం చేసినా, ఎంత ఏడ్చినా, వారికి ఒత్తిడికి లొంగకూడదు. మీరు లోగిపోతే ఆ రూల్స్‌కు విలువ ఉండదు. ప్రతీసారి ఇలానే చేసే అవకాశం ఉంది. మరింత మొండిగా మారే ప్రమాదం ఉంది. "ఈ ఆహారపదార్థాలను ఎక్కువ మంట మీద వండితే క్యాన్సర్ రావడం పక్క" ప్రశాంతంగా వ్యవహరించండి పిల్లలు మొండిగా ఉన్నప్పుడు చాలామంది తల్లిదండ్రులు తమ ఓపికను కోల్పోతుంటారు. ప్రశాంతంగా లేకుండా కఠినంగా వ్యవహరిస్తుంటారు. కొందరు తల్లిదండ్రులు పిల్లలపై అరుస్తుంటారు. వారిని కొడతారు కూడా. పిల్లల పట్ల ఇలా వ్యవహరించడం ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల పిల్లలు ఇంకా మొండిగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పిల్లలు మొండితనం ప్రదర్శించేటప్పుడు భావోద్వేగాలకు లోనవకుండా ప్రశాంతంగా ఉంటూ వారి చర్యలపై స్పందించాలట. ప్రశాంతంగా ఉంటూ వారిని మార్చే ప్రయత్నం చేయాలట.

